# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





తొండవాడ హౌసింగ్ కాలనీ లో పర్యటించిన మంత్రి కొల్లు పార్థసారథి, ఎమ్మెల్యే పులివర్తి నాని


సంపుటి:02 | సంచిక:81 | ఆదివారం | నవంబర్ 10, 2024 | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Kadapa, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana


# ఇది నిజమేనా..?

## పాటల మాంత్రికుడు ఉన్నాడట..!



బాలుగారు ఉండి ఉంటే ఏమయి పోయేవారో...

పది వేలు ఇచ్చి పది పాటలు ఇవ్వాలనడడం ...

ఫలానా వారితోనే పాటలుండా లని అనడంలో అర్ధం...?

ఆ ముష్టి కోసం అన్నీ ఊ అంటున్న వైనం..

ఘంటసాల, ఇళయరాజా జేసుదాసు లు ప్రేమ పాటలు పాడితే..

ఆహా అమోఘం అంటున్నారు .. అవే పాటలు మాంత్రికుడు పాడితే...

హరిశ్చంద్ర లో కాటుసీను అయ్యే...

మాటలే సరిగా స్పష్టం రావు...మళ్లీ తానొక ...?

ఇది కదా కళామాతల్లి కన్నీరు కార్చేది...

వాలిపోతున్న వయస్సు లో ఈ వయ్యారాలేల..

మాంత్రికుడా... మాటల తాంత్రికుడా...

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

అయ్యో కళామాతల్లి కి ఎంతటి కష్ట మొచ్చినదో.పాటలే సరిగా రావు ఇక పాడటం చూస్తే ప్రేక్షకులకు తప్పని పరిస్థితుల్లో చప్పట్లు కోట్టాల్సి వస్తుంటే...రూపాయలు ఉన్నాయని రూపాలు మార్చుతూ లేనిది ఉన్నట్లు చూపించుకోవాలని చేస్తున్న చేష్టలు డిగిన చేష్టలు చూసి కళామాతల్లి కన్నీరు కారుస్తుంది. పదివేలు ఇచ్చి పది పాటలు కావాలని డిమాండ్ చేయడం అవి కూడా ఫలానా వారితోనే ఫలానా పాటలు పాడతా అంటే ఆ పది రూపాయలకోసం ఆ సంస్థ లు ఉ అంటుంటే పెద్ద పెద్ద ఫోటోలు ఉండాలి...పెద్ద పెద్ద బిరుదులుండాలి ఇలా ఒకటి కాదు వాలిపోతున్న వయస్సులో వయ్యారాలు చూసి వారినీ వేశాలో అంటూ వినుకిది వినిపిస్తుంది. మాటల్లోనే స్పష్టత లేదు తెలుగు నుడికారాలు సరిగా పలకడం రాక పోయిన రూపాయలు ఉన్నాయని రూపం చూపిస్తూ ఆ రూపాయి తో అందరి రూపాలను కూడా తారుమారు చేయాలని చూస్తుంటే తప్పని పరిస్థితులలో తడబాటుకు గురిఅవుతూ తమలో తాము తపన చెందుతున్నారు కొందరు.శ్రీ పండితారాధ్య బాలసుబ్రహ్మణ్యం నే పాటల మాంత్రికుడు అనుటకు ఎన్నో దశాబ్దాలు పట్టింది. పాటకు, పల్లవి కి శృతి కి లయకు అసలు పాటలు ఎన్ని రకాలు ఉన్నాయో తెలియని పూటకో ఒక చోట ట్రాక్ ల మీద పాడే ఇతగాడికి ఆ బిరుదు ఎవరిచ్చారు... అందుకు అర్హత ఉందా...

మిగతా 2లో



# పాయకాపురంలో పుస్తకావిష్కరణ జరిగిందా...?

-పుస్తకావిష్కరణ పేరుతో ఎవరు పుస్తులు తెంచాలన్నారు...

-వాడి ముష్టి కోసం ఎగబాకిందేవరు...

-ఆ పన్నెండు మంది అతగాడిని ఎందుకు టార్గెట్ చేశారు. .

-గ్రంథాలయంలో కూసిన కూతలు నిజం కాదా..

-ఆ కూతలు నిజమైతే ఎలా.. కాకుంటే ఏమిటీ.. ?

-అన్ని అబద్ధాలే అయితే అబద్ధాల వెనుక ఉన్న ఆంతర్యం మేమిటీ...?

-ఆహ్లాదకరమైన వాతావరణం లో అలజడులు దేనికోసం..?

-అంత మొనగాడైతే అక్కడనుంచి ఉడాయించడం దేనికీ ..

-అతగాడిలో ఉన్న అంతర్యమేమిటీ...

-ఈ తప్పులకు జీడిమెట్ల రౌడీ అండగా ఉంటాడా..

-కళారంగం లో ఈ అల్లకల్లోలం దేనికీ..

-ఎవరి స్వార్థం కోసం ఇదంతా జరుగుతుంది....

-పాయకాపురం పూర్తికథ ఏమిటీ..?

వచ్చే సంచికలో... మీ ప్రజాభూమి లో...



## రోడ్డు ప్రమాదాల సమయంలో పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలి

-డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్

2

## నామినేటెడ్ పదవుల రెండో జాబితా రిలీజ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల రెండో జాబితాను శనివారం విడుదల చేసింది. మిత్ర పక్షాలైన జనసేన, బీజేపీ నేతలతో కసరత్తు చేసిన అనంతరం సీఎం చంద్రబాబు ఏపీలో కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల రెండో జాబితాను విడుదల చేశారు.

రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారుగా మహమ్మద్ షరీఫ్,రాష్ట్ర నైతిక విలువల సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావు,శెట్టిబలిజ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ గా కుడిపూడి సత్తిబాబు,గవర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ గా మాల సురేంద్ర,కళింగ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ గా రోణంకి కృష్ణంనాయుడు, కొప్పవెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ గా పీవీజీ కుమార్ గా జాబితా విడుదల చేశారు.





# నవ ఆవిష్కరణలతోనే సంపద సృష్టి



2

- పేదరిక నిర్మూలనకూ, సంక్షేమ పథకాల సుస్థిర అమలుకూ బాటలు
- సీ-ప్లేన్ సౌకర్యంతో రవాణాతో పాటు పర్యాటక రంగంలోనూ విప్లవాత్మక మార్పులు
- సీ-ప్లేన్ ప్రయాణం సరికొత్త అనుభూతినిస్తుంది
- పర్యాటక రంగ అభివృద్ధితో లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు
- ఎన్ని కష్టాలున్నప్పటికీ వాటన్నింటినీ అధిగమించి.. ఏపీ బ్రాండ్‌కు పునర్వైభవం తెస్తాం
- రాష్ట్రాన్ని నెం.1గా నిలబెట్టేవరకు నిద్రపోము
- రాష్ట్రంలో పీపీపీ విధానంలో సంపద సృష్టికి అపార అవకాశాలు
- నాలెడ్జ్ ఎకానమీలో పెను మార్పులు వచ్చాయి. ఇంకా వస్తాయి..
- రాబోయే రోజుల్లో యువత స్మార్ట్ వర్క్‌కు ప్రాధాన్యమివ్వాలి
- టెక్నాలజీని ఉపయోగించుకుంటే భవిష్యత్తు బంగారమవుతుంది
- డీప్ టెక్నాలజీని అడాప్ట్ చేసుకుంటే ప్రపంచానికి సేవలు అందించే అవకాశం
- రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక విధానంతో కృషి
- రాష్ట్రంలో లా అండర్ ఆర్డర్ సమస్య ఉంటే టూరిజం రాదు
- ప్రశాంతమైన వాతావరణం ఉంటే ఆ ప్రశాంత వాతావరణం కోసం ప్రపంచం మొత్తం వచ్చే పరిస్థితి వస్తుంది.



- పరిశ్రమలూ వస్తాయి.. మన భవిష్యత్తు బాగుంటుంది
- సీ-ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



## బిజెపి-ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నాశనం చేయాలను కుంటున్నాయి..

-రాహుల్‌గాంధీ



2

## పవన్ తో డీజీపీ భేటీ

ప్రజాభూమి

## పవన్ తో డీజీపీ భేటీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో డీజీపీ ద్వారకా తిరుమలరావు భేటీ అయ్యా రు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో వీరిద్దరూ పలు విషయాలపై చర్చించుకున్నారు. ఇటీవల రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడి ఘటనలు అలాగే సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులపై కూటమి ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న నేరాలు, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు, అరెస్టులపై డిప్యూటీ సీఎం పవన్‌తో చర్చించినట్లు సమాచారం. గతంలో సామాజిక మాధ్యమాల్లో వైఎస్సార్సీపీ నేతల పోస్టులపై చర్యలు తీసుకోవడంలో పోలీసుల తీరుని పవన్ కల్యాణ్ తప్పుబట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్‌తో డీజీపీ ద్వారకా తిరుమలరావు సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.

## బిజెపి-ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నాశనం చేయాలనుకుంటున్నాయి..

జార్ఖండ్ : బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు రాజ్యాంగాన్ని నాశనం చేయాలనుకుంటున్నాయి. అయితే మేము దాన్ని రక్షించుకుంటూనే ఉంటాము అని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీ అన్నారు. శనివారం జార్ఖండ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ.. 'ఇండియా బ్లాక్ భాగస్వామ్య పార్టీల్ని గెలిపిస్తే రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తాయి. దేశంలో సిద్ధాంతాల యుద్ధం నడుస్తోంది. ఒకవైపు ఇండియా బ్లాక్, మరోవైపు బిజెపి ఆర్ఎస్ఎస్‌లు ఉన్నాయి. ఒకవైపు ప్రేమ, ఐక్యత, సోదరభావం ఉంటే.. మరోవైపు హింస, కోపం, అహంకారం ఉన్నాయి. ఇండియా బ్లాక్ రాజ్యాంగాన్ని పరిరక్షించాలనుకుంటుంటే.. బిజెపి ఆర్ఎస్ఎస్‌లు దాన్ని నాశనం చేయాలనుకుంటున్నాయి' అని ఆయన అన్నారు.

## పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలి

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-
రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో బాధ్యతగా ప్రవర్తించాల్సిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పోలీసులు బాధ్యతగా పని చేయకపోతే వారు చేసిన తప్పులు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తాయన్నారు. ఇటీవల కాకినాడ జిల్లా తుని సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా, ఈ వ్యవహారంలో పోలీసులు ప్రవర్తించిన తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రమాదం గురించి ఫిర్యాదు చేయడానికి వెళ్లిన బాధితుల తల్లిదండ్రులను పోలీసులు వ్యవహరించిన తీరు ఆ కుటుంబాలకు తీవ్ర మనస్తాపానికి గురి చేసిందని తెలిపారు. శనివారం మంగళగిరిలోని ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఇటీవల తుని సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పవన్ కళ్యాణ్ పరామర్శించారు. ప్రమాద వివరాలు తెలుసుకుని చలించిపోయారు. మృతుల కుటుంబాలకు తన ట్రస్ట్ 'పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్' నుంచి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

## ఇది నిజమేనా..?

## పాటల మాంత్రికుడు ఉన్నాడట..!

మొదటిపేజీ తరువాయి

ఇచ్చేవారు ఏ ప్రామాణికం చూసి ఇచ్చారు...ఏ రూపాయి ఆశపడి ఇచ్చారు ఇలా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అసలు పాట అంటేమాటలను అందంగా రాగ తాళ బద్ధంగా వినిపించడాన్ని పాట అంటారు. వీటిలో కొన్నింటిని గీతాలు, గేయాలు అని కూడా అనవచ్చును.పాటలోని భాగాలు ..పల్లవి: పాటలో మొదటి భాగం. ఇది ప్రతి చరణం తర్వాత మళ్ళీ పాడవలసి వుంటుంది.అనుపల్లవి: పల్లవి తర్వాత పాడే మొదటి చరణం.చరణాలు: చరణాలు పల్లవి తర్వాత పాడే భాగం. ఇవి సామాన్యంగా 3-5 ఉంటాయి.పాటల రకాలు ఎన్ని ఉన్నాయంటే అప్పగింతల పాటలు,ఎంకి పాటలు,కలుపు పాటలు,కూనలమ్మ పదాలు,కోతల పాటలు,గొబ్బిళ్ళ పాటలు,చెక్కభజన పాటలు,జట్టిజాం పాటలు, జానపద గీతాలు,జోల పాటలు,దేశభక్తి గేయాలు, నాట్ల పాటలు,,నీలగిరి పాటలు,పిల్లల పాటలు,పెళ్ళి పాటలు,లాలి పాటలు,మంగళహారతి పాటలు,మేలు కొలుపు పాటలు,భక్తి పాటలు,విషాద గీతాలు, యుగళ గీతాలు,శివుని పాటలు,సినిమా పాటలురాముని పాటలుఇలా ఇన్ని రకాలున్నాయి.ఇక గానం అంటే గానం అనేది కంఠ స్వరంతో సంగీత ధ్వనులు ఉత్పత్తి చేసే ఒక కళ. గానం చేసే వ్యక్తిని గాయకుడు లేదా గాత్రధారి అంటారు. వినసొంపుగా గానం చేసే వారిని గాన కళాకారులు అంటారు. గాయకులు సంగీత వాయిద్యాలతో తోడుగా లేదా లేకుండా పాటలు పాడుతారు. గాయకులు గాయక బృందం లేదా వాయిద్యకారుల బృందం వంటి సంగీతకారుల బృందంలో పాడటం తరచుగా జరుగుతుంది. గాయకుడు సహగాయకులతో కాక ఒంటరిగా ప్రేక్షకుల కోసం పాడితే దానిని సోలో గానం అంటారు. సోలో గానంలో ఎంతమంది సంగీత వాయిద్యకారులు సంగీతాన్ని వాయించినప్పటికి గానం చేసేది మాత్రం ఒకే ఒక్క గాయకుడు మాత్రమే. ఇది మత భక్తి యొక్క రూపంగా, అభిరుచిగా, ఆనందం, సౌకర్యం, ఆచారం యొక్క మూలంగా, సంగీత విద్యలో భాగంగా లేదా వృత్తిగా చేయవచ్చు. గానం చేయడంలో రాణించడానికి సమయం, అంకితభావం, బోధన, క్రమమైన అభ్యాసం అవసరం. రోజూ ప్రాక్టీస్ చేస్తే, శబ్దాలు మరింత స్పష్టంగా, బలంగా మారతాయి. వృత్తిపరమైన గాయకులు సాధారణంగా వారి వృత్తిని క్లాసికల్ లేదా రాక్ వంటి ఒక నిర్దిష్ట సంగీత శైలిని ఎంచుకుంటారు, అయితే కొంతమంది వృత్తిపరమైన గాయకులు ఒకే రకం గాన కళపైనే కాక క్లాసికల్, రాక్ వంటి ఇతర గాన కళలలోను తమ గాన ప్రతిభను ప్రదర్శించి రాణించగలుగుతారు. గాన విద్యార్థులు గానం చేయుటలో మెళకువలు నేర్చుకొనుటకు సంగీత పాఠశాలలో చేరి గాత్ర బోధకుడు లేదా స్వర శిక్షకుడి నుండి గాత్ర శిక్షణ పొందుతారు. గాన శిక్షణలో రాణించిన గాన విద్యార్థులు వృత్తిపరమైన గాయకులుగా ఎదుగుతారు. కొంతమంది గానశిక్షణ తీసుకోకుండానే స్వయం అభ్యాసం ద్వారా వృత్తిపరమైన గాయకులుగా రాణించారు. ఉదాహరణకు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం స్వయం అభ్యాసం ద్వారా గాన కళాకారిడిగా కీర్తి గడించారు.మరి ఇంతటి గానాన్ని వినిపిస్తాడా ఈ పాటల మాంత్రికుడు. ఇక శృతి లయలు గురించి చెప్పాలంటే శ్రుతిని శృతి అని కూడా అంటారు. భారతీయ సంగీత చరిత్రలో అనేక సందర్భాలలో వాడబడిన ఒక సంస్కృత పదం శృతి. మానవుని చెవి గుర్తించే స్వరస్థాయి యొక్క చిన్న విరామాలను శృతి అంటారు. శృతి యొక్క నిజమైన అర్థాన్ని తెలుసుకోవడానికి, దాని ప్రాముఖ్యతను తెలియజేయడానికి భారతీయ సంగీతంలో అనేక సందర్భాలలో ఈ పదాన్ని ఉపయోగించారు. రెండు గమనికల యొక్క స్పష్టమైన వ్యత్యాసాన్ని, వాటి మధ్యగల అంతరాన్ని అర్థం చేసుకోవడానికి భారతదేశంలో శృతిని ఉపయోగించారు. వీరు మధురమైన శ్రావ్యం కోసం శ్రావ్య నిర్మాణములను ఒక పద్ధతి ప్రకారం తరగతులుగా రూపొందించుకున్నారు. వీరు తదుపరి షడ్జమంగా, మధ్యమంగా విభజించారు. విరామాల చేత వేరు చేయబడిన గమనికల (స్వరాల) కొలత పద్ధతికి శృతిని ఉపయోగిస్తారు.లయ లేదా రిథమ్ అనేది సంగీతంలో పునరావృతమయ్యే పల్స్ లేదా బీట్ ఉపయోగించడం ద్వారా సృష్టించబడుతుంది, ఇది శ్రావ్యత, సామరస్యానికి పునాదిని అందిస్తుంది. రిథమ్ అనేక కళారూపాలలో ముఖ్యమైన భాగం,, ఇది మన భావోద్వేగాలు, శారీరక ప్రతిస్పందనలపై శక్తివంతమైన ప్రభావాన్ని చూపుతుంది. రిథమ్ అనేది ప్రతి ప్రధాన "బీట్" లేదా యాస మధ్య సమయం యొక్క నిడివిని సూచిస్తుంది, ఉదాహరణకు సంగీతం యొక్క భాగం. ఇది లయను రూపొందించే శబ్దాలు, నిశ్శబ్దాల క్రమం. సాధారణ, సమంగా ఉండే బీట్‌ల సమూహం యొక్క మొదటి బీట్ సాధారణంగా బీట్ల కంటే బలంగా అనిపిస్తుంది. మనం సంగీతాన్ని వ్రాసేటప్పుడు, మనం ప్రతి సమూహాన్ని బార్‌లలో ఉంచుతాము (లేదా "కొలతలు").లయలు వేర్వేరు నమూనాలను కలిగి ఉంటాయి, వీటిని చప్పట్లు కొట్టటం ద్వారా సూచించవచ్చు. పాశ్చాత్య సంగీతంలో, ఈ నమూనాలు సాధారణం:1 2, 1 21 2 3, 1 2 31 2 3 4, 1 2 3 4.సంగీతంలో, సంగీత గురువు సంగీతం యొక్క టెంపో లేదా వేగాన్ని సూచించడానికి కర్ర లేదా వారి చేతులను ఉపయోగించి సమయాన్ని కొడతారు, ఈ బీట్‌కు సంబంధించి సంగీతం యొక్క లయ ప్లే చేయబడుతుంది లేదా పాడబడుతుంది. గురువు యొక్క కదలికలు ప్రదర్శనకారులకు సంగీతం యొక్క డైనమిక్స్, పదజాలం, ఇతర వ్యక్తీకరణ అంశాలను సూచించడంలో సహాయపడతాయి, ఇది ఏకీకృత వివరణను అనుమతిస్తుంది. స్థిరమైన బీట్‌ను ఉంచడం ద్వారా, గురువు ప్రదర్శన అంతటా లయ యొక్క స్థిరమైన భావాన్ని కొనసాగించడంలో సహాయపడుతుంది, ప్రేక్షకులకు సమన్వయ, చక్కగా వ్యవస్థీకృత సంగీత అనుభవాన్ని సృష్టిస్తుంది. ఇంతటి గొప్పగా ఉన్నా వాటి గురించి తెలుసా అంటే ఓహో శృతి లయ అయితే నేను వారి తోనే పది పది పాటలు కావాలంటే ఇంకో పదివేలు ఇస్తా అనడమా...ఇక తాళం గురించి చూస్తే తాళం అనేది పాటకు సక్రమమైన చక్రం లాంటిది. ఇది పాటకు వాయిద్య రూపంలో అందే సహకారం. అఖండమైన కాలాన్ని, ఖండాలుగా చేసి హెచ్చు తగ్గులు లేకుండా నికరంగా జోడించి, శ్రోతలను తన్మయుల్ని చేయించగలిగేది తాళము. రాగము, తాళము మన కర్ణాటక సంగీతం యొక్క ప్రాణములు, ఐరోపా సంగీతములో మన సంగీతములో కల పలువిధములైన తాళములు ఉన్నాయి.తాళము" అనగా సంగీతమును కొలుచు కొలతబద్ద. ఒక వస్త్రమును అర్థ గజము, పావుగజము, రెండు, మూడు గజములు మొదలైన కొలతలతో ఎట్లు మనం కొలబద్దతో కులుచుచున్నామో, అట్లే సంగీత గానమును కూడా చాలా విధములైన తాళములచే వాటివాటిని వేరువేరుగా కొలుచుచున్నాము. తాళములు ఏడు, ముప్పదిఐదు, నూట ఎనిమిది రకములుగా వ్యవహరించుట గలదు. పూర్వీకులు ఎన్ని రకములైన తాళములు కనుగొన్ననూ ప్రస్తుతం 35 రకాల తాళములు అందుబాటులో ఉన్నాయి.ధ్రువ తాళం: చతురస్రం - 4+2+4+4 = 14మఠ్య తాళం: చతురస్రం - 4+2+4 = 10రూపక తాళం: చతురస్రం - 3+4 = 6ఏక తాళం: చతురస్రం - 4త్రిపుట తాళం: త్రిశం - 3+2+2 = 7ఝంపె తాళం: మిశ్ర జాతి - 7+1+2 = 10ఆట తాళం: ఖండ జాతి - 5+5+2+2 = 14పంచత్రింశతి సంగీత తాళములుమార్చు, ధ్రువ, మధ్య, రూప, ఝంప, త్రిపుట, ఆట, ఏక, మణి, సార, చక్ , కదంబ, శంఖ, గుప్త, సుధ, ప్రమాణ, ఉదయ, రాజ, చణ, దుష్కర, విదశ, రత, పూర్ణ, ఉదీర్ణ, కుల, సుర, లీల, లోయ, రాగ, బువన, రావ, బిందు, కర, భోగ, ధీర, వసు ఇన్నిఉన్నాయి. ఇవి కొన్ని మాత్రమే.ఇలా ఇంకా బోలెడు ఉన్నాయి. ఇలా శృతి లయ రాగం తానం పల్లవి అనుపల్లవి ల మేళవింపుతో సరిగమలతో సయ్యాటలు ఆడే మహాగాయకుల బిరుదును తనకు తానే తగిలించుకుని తానొక శ్రీపతి ని మించిన వాడినని అందరిని ముంచుతూ ఉంటే ఈ మాయ ప్రపంచంలో కళామతల్లి తీరు మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా తయారు అయ్యిందని కళాభిమానులు కలత చెందుతున్నారు. ఇలాంటి నకిలీ ల వల్ల కళారంగం నాశనమవుతుందని ఆ నోట ఈ నోట వింటుంటే ముక్కున వేలేసుకుంటున్నారు నిజమైన కళాకారులు.ఈ విధానం మారాలని సరదా కోసం పాటలు పాడటం తప్పు కాదని ఆ సరదాలో సంగీత విద్వాంసులకు సైతం చీత్కారాలు పుట్టే విధంగా చేయడమే సరియైన విధానం కాదని పలువురు సంగీత ప్రియులు సూచిస్తున్నారు.

# నవ ఆవిష్కరణలతోనే సంపద సృష్టి




ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
నవ ఆవిష్కరణలతోనే సంపద సృష్టి సాధ్యపడుతుందని.. తద్వారా పేదరిక నిర్మూలనకూ, సంక్షేమ పథకాల సుస్థిర అమలుకు వీలవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సీ-ప్లేన్ సౌకర్యంతో రవాణాతో పాటు పర్యాటక రంగంలోనూ విప్లవాత్మక మార్పులతో అభివృద్ధి జరుగు తుందని పేర్కొన్నారు. ఎన్ని కష్టాలున్నా రాష్ట్రాన్ని నెం.1గా నిలబెట్టే వరకు నిద్రపోకుండా పనిచేస్తామని పునరుద్ఘాటించారు. వీలైనంత తొందరగా అనుకున్న ప్రగతిని సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాను. ఇప్పుడు నాలుగోసారి ముఖ్యమంత్రి పదవిలో ఉన్నాను. మూడుసార్లూ ఎప్పుడూ ఇంత కష్టమనిపించలేదు. ఈసారి మాత్రం విధ్వంసం అయిన వ్యవస్థను బాగుచేయడానికి చాలా సమస్యలున్నా విడవకుండా పరిపాలనను గాడిలో పెట్టేబాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.. అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం విజయవాడ పున్నమి ఘాట్ వద్ద సీ-ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు.కేంద్రం సహకారంతో స్వయంకృషితో రాష్ట్రాన్ని నెం.1గా నిలబెడతాం:ఆంధ్రప్రదేశ్ అంటే నిన్నటి వరకు అపహేళనగా చూసేవారు. ఎక్కడచూసినా గుంతలే ఉంటాయి.. పట్టణాల్లో ఎక్కడచూసినా చెత్తే.. అంటూ హేళనచేసే పరిస్థితి ఉండేది. ఇలాంటి పరిస్థితుల్ని చక్కదిద్ది ఏపీని మళ్లీ నెం.1గా నిలిపే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్రంలోని యువతకు, మేధావులకు తెలియజేస్తున్నాను. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 93 శాతం స్ట్రైకింగ్ రేటుతో గెలిపించారు. రాష్ట్రాన్ని నిలబెట్టినందుకు అందరికీ ధన్యవాదాలు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తీసుకొస్తున్నాం. దీనికి కొంత సమయం పడుతుంది. కేంద్రం సహకారంతో, స్వయం కృషితో పనిచేసి రాష్ట్రాన్ని నెం.1గా నిలబెడతానని హామీ ఇస్తున్నాను.సీ-ప్లేన్ వినూత్న అవకాశం:రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడానికి, రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు పెంచడానికి, ఉపాధి, ఉద్యోగావకాశాలు సృష్టించడానికి అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలనూ ఉపయోగించుకోవాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలి.. సంపద సృష్టి జరగాలి.. అప్పుడే ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే ఆ ఆదాయాన్ని పేదరిక నిర్మూలన కోసం సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు అవకాశముంటుంది. అసలు సంపదే లేకుంటే అప్పులు చేసి అరకొర సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తే అది శాశ్వతం కాదు. ఇదే మాట అప్పుడూ చెప్పాను. ఇప్పుడూ అదే చెబుతున్నాను. నేటి ఆధునిక టెక్నాలజీని పూర్తిగా వినియోగించుకొని జీరో పావర్టీకి కృషిచేసి.. పేదలను కూడా పైకి తీసుకురావొచ్చు. ఒక ప్రభుత్వ విధానం వల్ల ప్రస్తుత తరాలతో పాటు భావితరాల భవిష్యత్తును మార్చేందుకు అవకాశము ంటుంది. 25 ఏళ్ల ముందే నేను ఐటీని ప్రమోట్ చేశాను. దీనివల్ల అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం భారతీయులకొస్తోంది. అందులో ఎక్కువగా తెలుగువారున్నారు. అమెరికాలోని భారతీయుల తలసరి ఆదాయం 1,20,000 డాలర్లు కాగా.. అమెరికాలోని అమెరికన్ల తలసరి ఆదాయం 60 వేల డాలర్లు. ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే తలసరి ఆదాయం 3 వేల డాలర్లు. ఈ పరిస్థితిని అధిగమించడానికి అమెరికాలో ఉన్నా.. విజయవాడలో ఉన్నా ఆదాయం పెంచేందుకు ప్రయత్నిస్తున్నా. అర్థం చేసుకొని ముందుకొస్తే ఆకాశమే హద్దుగా అభివృద్ధికి ఈ ప్రభుత్వం అవకాశాలు ఇస్తుందని అన్నారు.రాబోయే రోజుల్లో సీ-ప్లేన్‌తో ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు:ప్రధాని నరేంద్ర మోదీగారుకూడా సీ-ప్లేన్ అభివృద్ధికి ముందుకొచ్చారని ముఖ్యమంత్రి వెల్లడించారు. నేనూ ప్రయత్నం చేశాను. మామూలుగా విమాన ఛార్జీలు ఎంతుంటాయో అదే విధంగా సీ-ప్లేన్ ఛార్జీలు కూడా ఉండే స్థాయికి తేగలిగితే ఈ రంగానికి మంచి భవిష్యత్తు ఉంటుంది. సీ-ప్లేన్‌కు ఎక్కడా విమానాశ్రయాలు అవసరం లేదు. 934 కి.మీ. మేర మనకు తీరప్రాంతం ఉంది. పక్కనే నగరాలున్నాయి. సీ-ప్లేన్ సహాయంతో పనులను చక్కబెట్టుకునే పరిస్థితి ఉంటుంది. రాబోయే రోజుల్లో విమనాశ్రయాలే కాకుండా సీ-ప్లేన్ ద్వారా ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు ఏర్పాటుచేసుకునే పరిస్థితి వస్తుంది. దానికి మనం కృషిచేయాల్సిన అవసరముంది. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా హైదరాబాద్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు తీసుకొచ్చాం. ఈరోజు ఆ విమానాశ్రయం వల్ల 18-20 శాతం వృద్ధిరేటు పెరిగే పరిస్థితి వచ్చింది. దేశంలో 800 ఫ్లయిట్లు ఉన్నాయి.. 275 హెలికాప్టర్లు ఉన్నాయి. ఈరోజు రామ్మోహన్ నాయుడుకు ఒకటే చెబుతున్నా. రాబోయే ఏడాది కాలంలో పది స్లీ-ప్లేన్స్ అభివృద్ధి చేయండి.. ఒకటి, రెండు సీ-ప్లేన్‌లను ఇక్కడే వాడుకునేందుకు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చాను. ఒకప్పుడు మొత్తం మనమే చేయాలనేది విధానం.. ఇప్పుడు ప్రభుత్వ విధానం.. మనం ఒక పాలసీ ఇస్తే ప్రైవేటు వ్యక్తులు వచ్చి పెట్టుబడులు పెట్టి సంపద సృష్టించే పరిస్థితికి వచ్చారు. దీన్నే మనం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానం అన్నాం. రోడ్లు వచ్చినా, విమానాశ్రయాలు వచ్చినా, విద్యుత్ వచ్చినా, అనేక మౌలిక వసతులు వచ్చినా అన్నీ పీపీపీలో వచ్చే పరిస్థితి వచ్చింది. ఒక్క వాట్సాప్ మెసేజ్‌తో 100 రకాల సేవలు:ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా వాట్సాప్‌లో మెసేజ్ పెడితే అవసరమైన సర్టిఫికేట్ వచ్చే పరిస్థితి త్వరలో రానుందని.. 100 రకాల సేవలు అందుబాటులో రానున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకుంటే భవిష్యత్తు బంగారమవుతుంది. ప్రపంచం నేడు చాలా వేగంగా ముందుకెళ్తోంది. మారుతున్న పరిస్థితులను మనం ఎప్పటికప్పుడు అధ్యయనం చేసుకోవాలి. టెక్నాలజీలో వస్తున్న మార్పులను అడాప్ట్ చేసుకొని ముందుకెళ్లాలి. దీనివల్ల మన భవిష్యత్తుతో పాటు రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుంది. ప్రతి ఛాలెంజ్‌నూ ఒక అవకాశంగా మార్చుకోవాలి.. ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలచ ుకోవాలని యువతకు సూచిస్తున్నా. మన రాష్ట్రంలో అపార వనరులున్నాయి.. డైనమిక్ ప్రజలు ఉన్నారు.. అదృష్టమో దురదృష్టమో తెలీదుకానీ ఇక్కడ ఉన్నవారు ఇక్కడ రాణించరుగానీ అమెరికాలో రాణిస్తారు.. పక్క రాష్ట్రాల్లో రాణిస్తారు. ఇక్కడున్న వారు కూడా రాణించే విషయంపై నేను చాలా స్పష్టతతో ఉన్నాను. అందుకే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అని ఒకప్పుడు అంటే ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాను. వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగం విస్తృతంగా పెరుగుతుంది. రాబోయే రోజుల్లో డ్రోన్ల ద్వారా ఎరువులను కూడా స్ప్రే చేసే పరిస్థితికి వస్తున్నాం. భూసార స్థాయిని కూడా డ్రోన్లు ద్వారా, శాటిలైట్ల ద్వారా తెలుసుకునే పరిస్థితి వస్తుంది. పంట ఎంత వస్తుందో డ్రోన్ల ద్వారా అంచనా వేసి.. కోతలకు, మార్కెటింగ్‌కు ముందుగానే ఏర్పాట్లు చేసుకునే పరిస్థితి వస్తుంది. నాలెడ్జ్ ఎకానమీలో పెను మార్పులు వచ్చాయి. ఇంకా వస్తాయి. రాబోయే రోజుల్లో హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. స్మార్ట్ వర్క్ వల్ల పదిరెట్లు ఎక్కువ పనిచేసే అవకాశం వస్తుంది. రియల్‌టైమ్ డేటాతో విప్లవాత్మక ప్రయోజనాలు ఉంటాయి. భవిష్యత్తులో ఏ నిర్ణయమైనా 80 శాతం కచ్చితత్వంతో తీసుకుంటే ఆ నిర్ణయం వల్ల మంచి ఫలితాలు వస్తాయి.డీప్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నాం:నేడు డీప్ టెక్నాలజీ ప్రమోట్ చేస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ డీప్ టెక్నాలజీని అడాప్ట్ చేసుకుంటే ప్రపంచానికి సేవలు అందించే అవకాశం యువతకు వస్తుందన్నారు. థింక్ గ్లోబల్లీ.. యాక్ట్ గ్లోబల్లీ అని అందుకే చెబుతూ వస్తున్నాను. ప్రధానమంత్రిగారు కూడా సీ-ప్లేన్ ఆలోచన చాలా మంచిదన్నారు. సీ-ప్లేన్ విధానాలను సరళీకృతం చేశారు. ప్రజలకు ఉపయోగపడేది ఏదైనా చేయగలిగే పరిస్థితిలో వారున్నారు. మనకు ఏడు పోర్టులున్నాయి. ఇంకా అయిదారు పోర్టులు వస్తాయి. మనకు ఏడు విమానాశ్రయాలున్నాయి. ఇంకా అయిదారు వస్తాయి. సీ-ప్లేన్ సహాయంతో ఎక్కడ కావాలంటే అక్కడ దిగొచ్చు. సముద్రంలో దిగొచ్చు. రిజర్వాయర్‌లో దిగొచ్చు. సీ-ప్లేన్ ప్రయాణం కొత్త అనుభూతినిస్తుంది. మౌలిక వసతులు మీద డబ్బులు ఖర్చుచేస్తే 2 నుంచి 2.5 రెట్లు మల్టిప్లయర్ ఎఫెక్ట్ వస్తుంది. ఉద్యోగాలు, ఆదాయం, జీవీఏ, జీఎస్‌డీపీ.. వంటివన్నీ ఆ మేరకు వస్తాయి. అదే పర్యాటకంపై పెట్టుబడులు పెడితే నాలుగు నుంచి 6 రెట్లు మల్టిప్లయర్ ఎఫెక్ట్ వస్తుంది. ఈ విషయాన్ని అందరూ గుర్తించాల్సిన అవసరముంది. ప్రపంచంలోని అతి సుందరమైన 10 ప్రాంతాల్లో గండికోట ఒకటి. అమెరికాలోని గ్రాండ్ కేనియన్‌తో సమానంగా మన గండికోట ఉంటుంది. దీన్ని మనం ఉపయోగించుకోలేకపోయాం. ఆరోజు ఎన్టీ రామారావు గారు ఇరిగేషన్ ప్రాజెక్టు గండికోటలో కట్టారు. దాన్ని ఈ రోజు పూర్తిచేసిన తర్వాత 25 టీఎంసీ నీళ్లు అందులో పెట్టే పరిస్థితికి వచ్చాం. నేరుగా ఇక్కడ సీ-ప్లేన్ ఎక్కి వెళితే నేరుగా గండికోటలో దిగి.. అక్కడ హోటల్ ఉండి.. మళ్లీ విజయవాడకు వచ్చే పరిస్థితి. టూరిజం డెవలప్‌మెంట్‌కు ఉండాల్సింది. మంచి హోటళ్లు, ఆతిథ్యం, మంచి రవాణా సౌకర్యాలు, మంచి ప్రాంతాలు ఉండాలి. మనకు అన్నీ ఉన్నాయి. కానీ.. ఇప్పటివరకు వీటిని సద్వినియోగం చేసుకోలేదు. టూరిజం వల్ల వైట్ కాలర్ జాబ్స్ వస్తాయి.టూరిజానికి ఇండస్ట్రియల్ స్టేటస్ ఇచ్చాం. త్వరలోనే విధానం వస్తుంది. మంచి హోటళ్లు తీసుకొస్తాం. ఆతిథ్యానికి ప్రాధాన్యం ఇస్తాం. కోనసీమ, అరకు వంటి సుందర ప్రాంతాలు ఉన్నాయి. అరకులో ప్రకృతి సోయగాలను చూస్తూ కాఫీ తాగితే వచ్చే అనుభవం పారిస్‌లో రాదని చెబుతున్నా. రాష్ట్రంలో లా అండర్ ఆర్డర్ సమస్య ఉంటే టూరిజం రాదు. రౌడీలుంటే ఈ ప్రాంతానికి ఎవరూ రారు. ప్రశాంతమైన వాతావరణం ఉంటే ఆ ప్రశాంతమైన వాతావరణం కోసం ప్రపంచం మొత్తం వచ్చే పరిస్థితి వస్తుంది. పరిశ్రమలు వస్తాయి. మన భవిష్యత్తు బాగుంటుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. సీ-ప్లేన్ ఓ కొత్త ప్రయోగం:సీ-ప్లేన్ ఓ కొత్త ప్రయోగమని.. చాలా సంతోషమని.. ఇలాంటి ప్రయోగాలు దేశంలో, ప్రపంచంలో ఎక్కడ జరిగినా మొదట అది అమరావతిలోనే జరగాలి.. మొట్టమొదట మనమే దాన్ని ప్రారంభించాలనేది మా అభిమతం. భవిష్యత్తులో ఇలాంటి వినూత్న కార్యక్రమాలన్నో చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, కష్టాలను అధిగమించి లక్ష్య సాధనకు పనిచేస్తామంటూ గౌరవ ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

# తొండవాడ హౌసింగ్ కాలనీ లో పర్యటించిన మంత్రి కొల్లు పార్థసారథి, ఎమ్మెల్యే పులివర్తి నాని





ప్రజాభూమి,చంద్రగిరి

ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు మూలం గత వైసిపి ప్రభుత్వం చేతగాని తనమేనని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొల్లు పార్థసారథి అన్నారు. చంద్రగిరి మండలం, తొండవాడ హౌసింగ్ కాలనీ లబ్దిదారులతో సమస్యలను సమీక్షించటానికి మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, మురళీ మోహన్ శనివారం సమావేశమయ్యారు. కాలనీకి వచ్చిన మంత్రి, ఎమ్మెల్యేలకు స్థానికులు అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు.డ్రైనేజీ, కాలువలు, వీధి లైట్లు, సిమెంట్ రోడ్లు,రేషన్ షాపు సమస్యలను కాలనీవాసులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత వైసిపి పాలకులు రాష్ట్రాన్ని పూర్తిగా అధోగతి పాలు చేసి, అభివృద్ధికి ఆమడ దూరంగా నెట్టేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 10.5 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి, ఆ భారాన్ని టిడిపి ప్రభుత్వం పై పెట్టేశారని మండిపడ్డారు. అప్పు చేయడం తప్పు కాదని, తీసుకొచ్చిన అప్పును దేనికి, ఎక్కడ, ఎందుకు ఖర్చు పెట్టారో అర్థం కాని పరిస్థితి నెలకొందని వివరించారు. గతంలో గృహనిర్మాణ శాఖకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.19వేల కోట్ల రూపాయలు వచ్చాయని, అందులో 4.5 వేల కోట్లకు రూపాయలు వైసీపీ ప్రభుత్వం ఏమి చేసిందో తెలియటం లేదన్నారు. దూరదృష్టి, ప్రణాళికలు లేకుండా ఇష్టా రీతిన ఖర్చు చేయడం వలననే నేడు ప్రజలు సంక్షోభంలో పడ్డారని చెప్పారు. బాధ్యతారాహితమైన పరిపాలన మూలంగా రాష్ట్రంలో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చే సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లు రూపొందించడానికి కార్యక్రమం చేపట్టారని గుర్తు చేశారు. డిప్యూటీ సిఎం పవన్ 3 వేలు కోట్లుతో 30 నుంచి 40 లక్షలతో ప్రతి పల్లెలో సిమెంట్ రోడ్లు వేయిస్తున్నారని తెలియజేశారు. గత ప్రభుత్వం పంచాయతీల నుంచి కూడా నిధులను వాడేసుకుని, పంచాయతీలను నిర్వీర్యం చేసిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటి మంత్రి లోకేష్ ల సహకా రంతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.20 లక్షల ఉద్యోగాలు సృష్టిం చి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి సిఎం కష్టపడుతున్నారని వివరించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఎన్ని కష్టాలు ఎదురైనా చంద్రబా బును వదిలిపెట్టలేదని, ఇలాంటి ఎమ్మెల్యే దొరక టం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని, పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచటానికి కొంత సమయం పడుతున్నదని చెప్పా రు. కాలనీలో అన్ని మౌలిక వసతులు కల్పించి 6 నెలల్లో నేనే వచ్చి అభివృద్ధి పనులు ప్రారంభిస్తానని మంత్రి సభాముఖంగా ప్రకటించారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని చూస్తే తనకు ఈర్షతోపాటు గర్వం కూడా కలుగుతున్నదన్నారు. చంద్రగిరి అభివృద్ధి కోసం నాని ముఖ్యమంత్రి నుంచి ఉప ముఖ్యమంత్రి నుంచి నిధులు మంజూరు చేయించుకుంటున్నారని వివరించారు. ఎమ్మెల్యే నానీకి నియోజకవర్గ అభివృద్ధిపై ఉన్న కమిట్మెంట్ తనకెంతో నచ్చిందన్నారు. తాను పాత్రికేయుడుగా



ఉన్న సమయంలో నుంచి నాని పార్టీ పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్ల చూపే విధేయత తనకెంతో గర్వం గా ఉందన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఆవాస ప్రాంతాలకు దూరంగా కాలనీలను ఏర్పాటు చేయటం దురదృష్టకరమని అయితే దానిని లబ్ధిదారుల అదృష్టంగా మార్చటానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ల సహాయ సహకారాలతో చంద్రగిరి నియో జక వర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, ఇతర శాఖల అధికారులు, స్థానిక కూటమి పార్టీల నాయకులు, మహిళలు, కాలనీ వాసులు , యువత పాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠం సందర్శించిన టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు



ప్రజాభూమి, రామచంద్రపురం

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు నూతన చైర్మన్ బోల్లినేని రాజగోపాల్ నాయుడు శనివారం రామచంద్రాపురం మండలంలోని రాయల చెరువు కట్టపై వెలిసి ఉన్న శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించారు. ముందుగా శ్రీ శక్తి పీఠానికి విచ్చేసిన టిటిడి చైర్మన్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనభాగం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కుర్తాళం పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వరానందభారతీ మహాస్వామి వారి ఆశీస్సులు శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతృ శ్రీ రమ్యానంద భారతి స్వామిని వారి ఆశీస్సులు తీసుకున్నారు.

## 450 మందికి అన్నదానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్ హిందూపురం పట్టణంలోని సద్గురు యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో 112వ రోజైన శనివారం 450 మందికి అన్నదానం నిర్వహించారు. నిత్యాన్నదానంలో భాగంగా కర్ణాటక చిత్రదుర్గకు చెందిన టివిన్ మాలతీ, ఎం.జి. సూర్యనారాయణల కుమారుడు ధ్రువ కుమార్, రంజిత వివాహం సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేసినట్లు సేవాసమితి నిర్వాహకులు రవిశంకర్ తెలిపారు. ఐ కైవారం తాతయ్య భక్తురాలు అశ్వత్తమ్మ అన్నదానం కోసం 25 కేజీలు బియ్యాన్ని వితరణ గావించారు. నిత్య అన్నదానం కోసం వితరణ ఇస్తున్న వారందరికీ కైవారం తాతయ్య ఆశీస్సులు ఉండాలని రవిశంకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి ప్రతినిధులు గొల్లన్న తదితరులు పాల్గొన్నారు.




## పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చెవిరెడ్డి జన్మదిన వేడుకలు

### భారీ ర్యాలీగా వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన సి.రామాపురం యువత



ప్రజాభూమి, రామచంద్రపురం

చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు స్వగ్రామం తుమ్మలగుంటలో ఘనంగా నిర్వహించారు. రామచంద్రపురం మండలం సి. రామాపురం గ్రామ సర్పంచి సుబ్రహ్మణ్యం రెడ్డి కుమారుడు పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు, యువకులు భారీ బైక్ ర్యాలీతో వెళ్లి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి పుష్పగుచు మిర్చి దుశాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల మనిషి, చంద్రగిరి ప్రజల కోసం అహర్నిశం కష్టపడే వ్యక్తి, మా అందరివాడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్న ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, శ్రీ కలియుగ వైకుంఠ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఆయనపై ఆయన కుటుంబ సభ్యులపై ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వైకాపా పూర్వ వైభవం కోసం అహర్నిశలు కష్టపడతామని తెలిపారు. ఎన్ని ఒడిదుడుకులు, ఎన్ని కష్టాలు వచ్చినా మా నాయకుడితోనే మా ప్రయాణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పి. సుబ్రహ్మణ్యం రెడ్డి, గురుస్వామి రెడ్డి, రాజారెడ్డి, గిరి, నరేష్, అనిల్, జగదీష్, గ్రామస్తులు అభిమానులు ,కార్యకర్తలు పాల్గొన్నారు



## రాయల చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం





### శాప్ చైర్మన్ రవి నాయుడుతో కలసి రాయల చెరువును పరిశీలించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి,రామచంద్రాపురం

రాష్ట్రంలోనే అతి పెద్దదైన రాయలచెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. రాష్ట్ర క్రీడాభివృద్ధి సంస్థ (శాప్) చేర్మెన్ రవి నాయుడు తో కలిసి శనివారం ఎమ్మెల్యే నాని రామచంద్రపురం మండలంలోని రాయలచెరువును పరిశీలించారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ తుడా చైర్మన్ నరసింహ యాదవ్ ఉన్నారు. రాయల చెరువు పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకి, శాప్ చైర్మన్ కి మండల కూటమి పార్టీల నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. డ్రాగన్ బోటింగ్ మరియు కయాకింగ్వాటర్ స్పోర్ట్స్ సంస్థ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రాగన్ బోటింగ్ మరియు కయాకింగ్ పోటీలను శాప్ చైర్మన్ తో కలిసి ఎమ్మెల్యే నాని ప్రారంభించారు. లైఫ్ జాకెట్లను ధరించి బోట్లలో రాయలచెరువు అంతా కలియతిరిగారు. అనంతరం ఎమ్మెల్యే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ పర్యాటకులను ఆకర్షించే విధంగా రాయల చెరువు కట్టను సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. 2021 లో సంభవించిన తుఫాను కారణంగా రాయలచెరువు కట్ట తెగుతుందనే సోషల్ మీడియాలో ప్రచారం చేయించి ప్రభుత్వం నుంచి నిధులను మంజూరు చేయించుకుని లబ్ధి పొందారని చెప్పారు. ఈ విషయాలన్నీ విన్న పెద్దాయన ప్రతిపక్ష నేతగా ఉండిన చంద్రబాబు నాయుడు రాయలచె



రువు కట్ట ప్రాంతాన్ని పర్యటించారు. తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత రాయల చెరువును పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుతామని చెప్పారని, ఆ మాటకు కట్టుబడి చెరువు అభివృద్ధికి త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని వివరించారు. అంతేకాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో 32 ఎకరాలలో జాతీయ, అంతర్జాతీయ క్రీడలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగుతున్నదని ఎమ్మెల్యే తెలియజేసారు. మంచి వాతావరణం, ప్రకృతి అందాలు వీక్షిస్తూ చక్కటి వాతావరణంలో పర్యాటకులకు కనువిందు చేసే విధంగా ఇక్కడి వాతావరణం రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఆహ్లాదం కోసం వచ్చే పర్యాటకులకు, తిరుమల ఆటవిడుపును పెంచటానికి చక్కటి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. ఇక్కడ వాటర్ స్పోర్ట్స్ ప్రారంభమైతే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందగలదని ఆశాభాగం వ్యక్తం చేశారు. ఆహ్లాదం కోసం వచ్చే పర్యాటకులకు, ఆటవిడుపును పెంచటానికి చక్కటి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దటానికి నిధులు మంజూరు చేయించడానికి కృషి చేస్తామని శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. ఇక్కడ స్థానిక యువతకు కూడా క్రీడలలో శిక్షణ ఇచ్చి దేవికి వివిధ స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దటానికి కృషి చేయటానికి డ్రాగన్ బోర్డు మరియు కయాకింగ్ డైరెక్టర్ ప్రదీప్ ఇబ్బందితో సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి మండల నాయకులు, కార్యకర్తలు, ఇతరులు ఉన్నారు.



## రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

### ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి, రామచంద్రపురం

రైతు సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. రామచంద్రపురం మండలం గంగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రంలో రైతులకు రబీ సీజన్ వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి అధ్యక్షతన వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు, సబ్సిడీల గురించి మండల వ్యవసాయ అధికారి శ్రీమతి స్రవంతి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలల సమయంలోనే ఇదే రైతు సేవా కేంద్రంలో సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీ రెండు సార్లు చేశామని తెలిపారు. మండలంలో కట్ట పైన ఉన్న పంచాయతీలకు దాదాపు మూడు కోట్ల వ్యయంతో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు పనులు ప్రారంభిం చారని తెలిపారు. పంచాయతీలో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి కానీ, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత ఆదర్శవంత నియోజకవర్గంగా చంద్రగిరి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని , అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని , అధికారులు ఎల్లవేళలా ప్రజల్లో ఉండాలని తెలిపారు. అత్యధిక మెజారిటీతో నన్ను



గెలిపించిన ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం, అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తుందని, రైతులకు ఎలాంటి కష్టం వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. మండలంలో ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే వేరుశనగ విత్తనా లను ప్రతి ఒక్క రైతు తీసుకోవాలని తెలిపారు. వేరుశనగ విత్తనాలను టిడిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటరమణ, ఎంపీడీవో, నాయకులు జనార్దన్ చౌదరి, చినబాబు, ఉమాపతి నాయుడు, జెడి జగన్, ఢిల్లీ నాథ్ రెడ్డి, విజయ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, బాబు యాదవ్, చిరంజీవి రెడ్డి, కోటీశ్వర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు జనార్దన్ చౌదరి, జనసేన అధ్యక్షుడు హరిప్రసాద్, అన్ని శాఖల అధికారులు, వ్యవసాయ సిబ్బంది, రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆరుగురు కర్ణాటక మద్యం విక్రేతలు అరెస్టు



ప్రజాభూమి, హిందూపురం టౌన్ హిందూపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల బృందం నిర్వహించారు. హిందూపురం, పరిగి మండలాల్లో అక్రమ మద్యం విక్రయాలపై దాడులు నిర్వహించి ఆరుగురు విక్రేతలను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు.

వీరిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసుకుని, 184 కర్ణాటక రాష్ట్ర మద్యం ప్యాకెట్ల ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ సునంద, ఎస్ఐలు ఫరూక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎన్టిపిసి నుంచి సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయండి

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు**



ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాల ప్రయోగశాలల్లో పరికరాలు సమకూర్చుకునేందుకు ఎన్ టి పి సి నుంచి సి ఎస్ ఆర్ నిధులు (కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు) రూ.12,17,39,355 మంజూరు చేయాలని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డిల్లీలోని స్కోప్ కంప్లెక్స్ కార్యాలయంలో ఆయనను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు.నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వస్తున్న కథనాలపై స్పందిస్తూ తాను సెప్టెంబరు 13న సందర్శించిన సమయంలో విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి సందర్భంగా పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, వాటిలో ముఖ్యంగా కాలం చెల్లిన అకడమిక్ లేబొరేటరీలు పనిచేయక పోవడంతో అవస్థలు పడుతున్నామని విద్యార్థులు తన వద్ద ప్రస్తావించారని ఎంపీ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాస్తవానికి విశ్వవిద్యాలయం ఏర్పాటు సమయంలో అందించిన ప్రయోగశాలలు అప్‌గ్రేడ్ కాలేదని, ప్రస్తుతం 90% పరికరాలు సరిగా పనిచేయక పోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన బోధన అందడం లేదని తన పరిశీలనలో గుర్తించినట్లు ఎంపీ మహేష్ కుమార్ ఆయనకు వివరించారు.ప్రయోగశాల పరికరాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన కొనుగోలు చేసి అప్‌గ్రేడ్ చేయాల్సి ఉన్నందున ల్యాబొరేటరీ పరికరాలను సమకూర్చుకునేందుకు అవసరమైన నిధుల మంజూరుకు యూనివర్సిటీ అధికారులు విభాగాల వారీగా అంచనాలు రూపొందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.భౌతిక శాస్త్రం విభాగానికి రూ.9,62,580, కెమికల్ ఇంజనీరింగ్ రూ. 75,35,664, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ రూ.4,98,00,000, ట్రిపుల్ఈకి రూ.46,50,000, ఎంఎంఈకి రూ.1,33,89,400, ఈసీఈకి రూ.2,32,03,699, సివిల్ కి రూ.6,47,758, మెకానికల్ ఇంజనీరింగ్ రూ.11,17,39,355, కెమిస్ట్రీకి 8,09,980, డార్మిటరీ మరియు కిచెన్ పునరుద్ధరణకు రూ. కోటి, అన్ని విభాగాలకు కలిపి రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (%=+ఖఖు%), నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రయోగశాలల్లో పరికరాలను సమకూర్చడానికి రూ.12,17,39,355 మంజూరు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆరోగ్య, సంరక్షణ, నైపుణ్యాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను మెరుగుపరచడం ఎన్.టి.పి.సి లక్ష్యం కాబట్టి సహకారం అందించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు.నూజివీడు ట్రిపుల్ ఐటి విద్యార్థులు తరపున తాను చేసిన విజ్ఞప్తికి నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గురు దీప్ సింగ్ సానుకూలంగా స్పందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

# ఎల్ టి ఆర్, 1/70చట్టం భూములను సాగు చేస్తున్న ఆదివాసీలకు హక్కు పట్టాలివ్వాలి



**సిపిఎం మండల 8వ మహాసభ డిమాండ్.**

**ప్రజాభూమి,బుట్టాయగూడెం**

తరతరాలుగా ఆదివాసీలు సాగుచేస్తున్న ఎల్ టి ఆర్, 1/70 చట్టం భూములకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సాగులో ఉన్న గిరిజనులకు హక్కు పట్టాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం డిమాండ్ చేశారు. మండలం లోని రెడ్డిగణపవరంలో శనివారం సిపిఎం పార్టీ బుట్టాయగూడెం మండలం 8వ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో ముందుగా అమరజీవి కొమరం బాబురావు స్మారక స్తూపం వద్ద సీనియర్ నాయకులు కోర్స జలపాలు పార్టీ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. అనంతరం స్మారక స్తూపం నుండి రుద్రరాజు సత్యనారాయణ రాజు (ఆర్ ఎస్ )నగర్ వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు.ఈ మహాసభకు తామా ముత్యాలమ్మ, వెట్టి వీరయ్య, పోలోజు నాగేశ్వరావులు అధ్యక్షత వ్యవహరించారు. ఈ మహాసభలనుద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ తాతముత్తాతలకాలం నుంచి ఏజెన్సీ ప్రాంతంలో ఎల్ టి ఆర్ , 1/70చట్టంలో వేల ఎకరాలు గిరిజనేతరులు అక్రమంగా సాగు చేస్తున్నారని చట్ట ప్రకారం స్థానిక ఆదివాసీలకు హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు భవితకు భరోసా అంటుంది కాని ఆదివాసీలకు భూమితోనే భవిష్యత్తు ఉంటుందని అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పోలవరంకు నిధులు విడుదల చేశామని నిత్యం గొప్పలు చెబుతుందని, ప్రాజెక్టు నిర్మాణంలో సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులైన నిర్వాసితులకు పరిహారం, పునరావాసం కల్పించడంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. తక్షణమే పోలవరం నిర్వాసితులకు పరిహారం, పునరావాసం కల్పించినప్పుడే తరలించాలి అన్నారు. పోలవరం నిర్వాసితులకు పరిహారం, పునరావాసం,యువతకు పరిహారం ఉపాధి చూపాలన్నారు. లేని పక్షంలో ఆదివాసీలతో పెద్దఎత్తున ఆందోళన చెప్పడతామని హెచ్చరించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ రవి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం విద్యావైద్యంకు అధిక ప్రాధాన్యత నిధులు ఇవ్వాలన్నారు.ఇప్పటికి మారుమూల గ్రామాల్లో పాఠశాలలులేవని,కొన్ని గ్రామాల్లో పాఠశాలలకు భవనాలు, కనీసవసతులు ఉండటం లేదని అన్నారు.మాతృ భాషా విద్యావాలంటీర్లలకు వేతన బకాయిలు,ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మూడేళ్ల కాలంలో పార్టీ చేసిన భూమి, ఉపాధి, ఇళ్ల స్థలాలకృషి, కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు.ఈ మహాసభలో మండల కమిటీ సభ్యులు కోర్స జలపాలు,యం నాగమణి, ఉడతా వెంకటేష్,కొయ్యల శ్రీను,కారం భాస్కర్, చంద్రు బుల్లెమ్మ, యం పోశమ్మ,యం నరేంద్ర,పొడియం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో నాటుసారాయి తయారీపై ఉక్కుపాదం

**రాష్ట్ర అబ్కారీ, మద్య నిషేద శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్**

**చెక్ పోస్టులను పటిష్ట పరిచి, సరిహద్దులలో విజిలెన్స్ నిఘా పెంపు**

**ఎంఆర్ పి ఉల్లంఘనకు పాల్పడితే షాపుల లైసెన్సు రద్దు**

**ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు**



ఏజెన్సీ ప్రాంతంలో నిషేదిత నాటు సారాయి తయారీ పట్ల కఠిన నియంత్రణ పాటించాలని రాష్ట్ర అబ్కారీ, మద్య నిషేద శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ అదేశించారు. నూతన మద్యం విధానం మేరకు ఎట్టి పరిస్థితులలో నాటు సారా వినియోగాన్ని సహించే ప్రసక్తే లేదన్నారు. శనివారం రాష్ట్రంలోని ఏలూరు డిపో , జంగారెడ్డి గూడెం అబ్కరీ స్టేషన్లను నిషాంత్ కుమార్ అకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అయా ప్రాంతాలలో మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా అన్ని రకాల బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.99కి క్వార్టర్ బాటిల్ నాణ్యమైన మద్యం తగినంత సరఫరా చేస్తున్నామని నిషాంత్ కుమార్ వివరించారు. తెలంగాణ సరిహద్దులలోని చెక్ పోస్టులను మరింత పటిష్ట పరుస్తున్నాని, సరిహద్దులలో విజిలెన్స్ నిఘాను పెంచామని స్పష్టం చేసారు. సరి:హద్దులలో మరింత అప్రమత్తత ఉండాలని అబ్కారీ అధికారులను అదేశించారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ త్రీ అమలు చేయాలి

**ఏటిఏ సంఘాలు డిమాండ్**

**ప్రజా భూమి, వేలూరుపాడు**



ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3ని పక్కగ అమలు చేయాలని లేని పక్షంలో గిరిజనులు తీవ్ర నష్టపోతారని ఏ టి ఏ రాష్ట్ర కోశాధికారి ధర్మరాజు అన్నారు. రాష్ట్ర 13వ ఆవిర్భావ దినోత్సవం వేలూరుపాడు లో నిర్వహించారు. ఏ టి ఏ జిల్లా ఉపాధ్యక్షులు కారం దొరయ్య మాట్లాడుతూ ఏజెన్సీలో జీవో నెంబర్ మూడు సాధించేవరకు ఏటిఏ పోరాడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు స్థానికులు నాయకులు ఉపాధ్యాయ సంఘాలు ఏటీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామవరపుకోటలో బంగారం షాప్ యజమానులు వినియోగదారులకు టోకర...

**ప్రజా భూమి, కామవరపుకోట**

కామవరపుకోట లోని మదీనా జ్యుయలర్స్ ప్రొప్రయటర్స్ షేక్ నజీర్, షేక్ ఫిరోజ్ అనువారుకుటుంబంతో సహా పరారైనట్లుగా కొంతమంది భాదితులుతెలిపారు. గత పది సంవత్సరాలనుండి బంగారం షాప్ నిర్వహిస్తూ చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలను మంచిమాటలతో ఆకట్టుకొని వస్తువులు తయారు చేసి ఇస్తూ వచ్చారు. పేద, మధ్య తరగతి, కూలీ నాలి చేసుకునేవారు,ఉద్యోగులు మొదలైన వారి దగ్గర బంగారం వస్తువులు చేస్తామని ఎక్కువ మొత్తంలో అడ్వాన్స్ గా తీసుకొని ప్రస్తుతం ఫోన్లు స్విచ్చాఫ్ చేసి ఎక్కడ ఉన్నారో తెలియని చోటుకు చెక్కేసారని భాదితులు లబో దిబో అంటున్నారు. కొంతమంది ఈ రోజు పోలీస్ వారిని సంప్రదించి కేసు పెట్టమని పిర్యాదు చేసియున్నారు. పోలీస్ వారు వెంటనే తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు.ద

# షెడ్యూల్ ప్రాంత ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ది కీలక పాత్ర.

**ఎటిఎ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు.**

**ప్రజాభూమి,బుట్టాయగూడెం**

షెడ్యూల్డ్ ప్రాంత ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తుందని జలగం రాంబాబు అన్నారు. స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శనివారం ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సరియం నాగేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏటియ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు పతాకావిష్కరణ చేసి, ప్రసంగిస్తూ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఏర్పడి 12 సంవత్సరాలయిందని,



పుష్కరకాలంగా ఎటిఎ ఉద్యమ కార్యాచరణలో షెడ్యూల్ ప్రాంత ఉపాధ్యాయులకు అనేక విజయాలను సాధించిందని తెలిపారు. షెడ్యూల్ ప్రాంతంలో 100% ప్రమోషన్లు అమలు చేయించిన ఏకైక సంఘం అని, జీవో నెంబర్ 3 రద్దు అయినప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి రివ్యూ పిటిషన్ వేసిన ఏకైక ఉపాధ్యాయ సంఘం అని అన్నారు. షెడ్యూల్ ప్రాంత ఉపాధ్యాయులకు 100% ప్రమోషన్లు అమలు చేయాలని ప్రభుత్వం ఇచ్చిన మెమోపై గిరిజనేతర ఉపాధ్యాయులు, సంఘాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పుడు ఇంప్లీడ్ పిటిషన్ వేసి, రాష్ట్రవ్యాప్తంగా 100% ప్రమోషన్లు అమలు చేయడానికి.ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఉద్యమమే కారణమని కొనియాడారు.షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి ఉపాధ్యాయుల జీవోలు, చట్టాలు అమలు పరచడానికి ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నిరంతరం పాటుపడుతుందని అన్నారు. పి ఆర్ సి ఆలస్యం అవుతున్న కారణంగా ఐ ఆర్ ను వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలు, డి ఏ లు, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 3 కు చట్టబద్ధత కల్పించడం కోసం ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని, దీనికోసం ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ (టి ఎ సి ) చొరవ తీసుకోవాలని కోరారు. జీలుగుమిల్లి ఎంఈఓ -2 సరియం బుచ్చియ్య మాట్లాడుతూ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జీవోలు, హక్కులు కోసం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. పిడిఎఫ్ ఎం ఎల్ సి షేక్ సాబ్జి మరణం కారణంగా జరుగుతున్న ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థి బి. గోపి మూర్తికి జిల్లా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తెల్లం రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు సోదెం రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు తెల్లం గంగరాజు, బుట్టాయిగూడెం,జీలుగుమిల్లి, పోలవరం మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులుహాజరయ్యారు.

# ప్రజా సేవే లక్ష్యం..

**రేకులషెడ్డు నిర్మాణానికి "వాసుపల్లి" రూ.5000లు ఆర్థిక సాయం**

**ప్రజాభూమి గాజువాక**

దుకాణం రేకుల షెడ్డు నిర్మాణానికి పేద మహిళకు రూ 5000 లను దక్షిణ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చేయూతనందించారు. ఆశీలమెట్ట కార్యాలయంలో శనివారం ఉదయం రాపాడ లక్ష్మి కి రూ.5000 ల సొంత నిధులను వాసుపల్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటో స్టూడియో షెడ్డు నిర్మాణానికి తన వంతు సాయం అందించానన్నారు. సేవే పరమావధిగా ప్రజలే దేవుళ్ళుగా భావిస్తూ దక్షిణ నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు తనకి కుటుంబ సభ్యులేనని వారి కష్టంలో తనకు తోచినైన సహాయం అందించడం బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. అధికారంలో ఉన్నప్పుడు నిత్యం ప్రజలతో ప్రజా దర్బార్ ద్వారా ప్రభుత్వం ద్వారా అందిస్తున్న అనేక పథకాలు చేరువ చేశామన్నారు. నేడు దైవ నిర్ణయంలో ప్రజల తీర్పులో అధికారంలో లేనప్పటికీ ఒకే విధంగా సేవలు అందించాలని దృక్పథంతో జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు మదర్ తెరిసా ఆదర్శంగా బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నిత్యం ప్రజా సేవలో ఉంటామని వాసుపల్లి గణేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు..



# ఆన్లైన్లో బ్యాంకులు ద్వారా కొనుక్కున్న భూములకు ఇబ్బంది పెడుతున్నారు!

**భూ బకాసురుల నుండి రక్షణ కల్పించండి డాక్టర్ వేడుకలు !**

**భూ అక్రమ దారులకు 14సం జైలు శిక్ష !**

**చంద్రబాబు లోకేష్ బాబు మమ్మల్ని రక్షించండి అంటూ డాక్టర్ వేడుకలు!**

**ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు**



భూములు పైన రోజురోజుకు దౌర్జన్యాల పెరిగిపోతున్నాయి సన్న చిన్న కారుతో పాటు ఉన్నత వర్గాలను కూడా టార్గెట్ చేస్తూ భూభాకాసురులు ఆక్రమణ చేస్తున్నారు. సమాజంలో సేవ చేసే వారిని కానీ, నలుగురికి ఉపయోగపడే వ్యక్తిని గాని ఆలోచించకుండా భూమి నాది ఆక్రమణ నాది అనే విధంగా భూవాకములు చేస్తున్నారు. అనుచరుగణముతో దాడులకు పాల్పడుతున్నారు. ఈ కోవలోకి చెందినదే టీ నర్సాపురం మండలంలోని వల్లంపట్ల గ్రామంలో ఏలూరుకు చెందిన హరి భగవాన్ 15 ఎకరాలు ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ భూమిపైన తమ్మిశెట్టి చంద్రశేఖర శ్రీనివాసరావు అనే అతను గుడివాడ ఆంధ్ర బ్యాంకులో అప్పు తీసుకున్నాడని అప్పు తీర్చుకపోవడం చేత డిఫాల్ట్ గా ప్రకటించి ఆన్లైన్ ద్వారా ఆప్షన్ పెట్టారని ఆ ఆక్షన్ లో ఆక్షన్ రూల్ ప్రకారం కొనుగోలు చేశానని ఆ తర్వాత ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న అని చెప్పారు. ఈ కొనుగోలు పైన హైకోర్టు కూడా వెళ్లారని హైకోర్టు కూడా వారికి వ్యతిరేకంగా కొట్టివేసిందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.ఈ భూమి నాది అంటూ ఆయన్ని అన్ని విధాలుగా అడ్డంకులు సృష్టిస్తూ ముందు మీరు నా దగ్గరికి రండి మాట్లాడుకుందాం అంటూ కాలయాపన చేస్తూ లక్షలాది రూపాయల పలసాయని అక్రమా మా అర్జున చేస్తున్నారు. ఇవన్నీ చేసింది ఎవరో కాదు టిడిపి పార్టీ మాజీ చింతలపూడి శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ, తమ్ముడు మాజీ సొసైటీ అధ్యక్షులు గంట సత్యంబాబు ఇరువురు కలిసి హరి భగవాన్ కు చుక్కలు చూపిస్తున్నారు. వీరు పార్టీని అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవహరించడానికి ఈ వ్యవహారం పరాకాష్ట. ఇదే మరి ఏ వర్గానికి చెందిన వారైనా అయితే ఈపాటికి పలాయనం చేసేవారు. అదే సామాజిక వర్గం కు చెందిన వారు అవడంతో కోర్టుల చుట్టూ అధికారుల చుట్టూ జిల్లాల చుట్టూ ఆర్డీవోలు చుట్టూ పోలీసులు చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. ఎన్ని రకాలుగా కాగితాలు ఉన్నప్పటికీ కూడా అవన్నీ జాంతానై మాకు చెందుతుంది. ఈ 15 ఎకరాలు కూడా గతంలో చుట్టుకున్నది.

**డాక్టర్ హరి భగవాన్ వివరణ**



టీ నర్సాపురం మండలంలోని మల్లు కుంట్ల ఉన్న పది ఎకరాల ఒక బిట్టు. 5 ఎకరాలు ఒక బిట్టు వెరసి 15 ఎకరాలు ఆంధ్ర బ్యాంకు ఆక్షన్ లో వైజాగ్ వారి ద్వారా కొనుగోలు చేశానని అన్ని రకాల కాగితాలు నా కున్నాయని ఈడుపుగంటి హరి భగవాన్ చెప్పారు. ఎన్ని కాయితాలు ఉన్న గత ఆరు మాసాల నుండి నన్ను క్షేత్రస్థాయిలోకి వెళ్ళనీయకుండగా ఫల సాయం పామాయిల్, కోకో పంటను వారి అనుచరుగణముతో కోసుకెళ్తూ నన్ను చంపుతానంటూ బెదిరిస్తున్నారని వాపోయారు. ఇప్పటికే లక్షలాది రూపాయలు పంటను కోసుకుని పోయారని వాపోయారు. నేడు పోలీస్ అధికారుల సమక్షంలో పంట చేను నాకు స్వాధీనం చేశారని. వారికి ఏమైనా కాగితాలు ఉంటే ఆర్డిఓ సమక్షంలో కానీ తాసిల్దారు సమక్షంలో కానీ రుజువు పరుచుకోవచ్చని పోలీసులు చెప్పారు అని చెప్పారు. ఏది ఏమైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు భూ అక్రమలు చేస్తే 14 ఏళ్ల జైలు శిక్ష విధించడం ఖాయమన్నారని వీరు ఇరువురికి ఎన్నేళ్లు జైలు శిక్ష వేస్తారు అని ఎదురుచూస్తున్నాను అని అన్నారు.

# మంగళగిరి ఏపీఐఐసీ ఆఫీస్ లో గాజువాక మెకానికల్ అసోసియేషన్ కమిటీ సభ్యులు

**ప్రజాభూమి గాజువాక**



మన మెకానిక్ అసోసియేషన్ నుండి కమిటీ సభ్యులు మంగళగిరి ఏపీఐఐసీ ఆఫీస్ కి వెళ్లి చైర్మన్ గారిని కలిసి అలాగే మంగళగిరి జనసేన పార్టీ ఆఫీస్ కి వెళ్లి పవన్ కళ్యాణ్ గారు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని మనం ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడే ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి మన మెకానిక్ లందరికీ అనకాపల్లి జిల్లా కోడూరులో ఏపీఐఐసీ వారు ఏర్పాటు చేసిన లేఔట్ లో ప్లాట్ లన్ని కూడా మా యూనియన్ సభ్యులకు కేటాయించాలని ప్రత్యేక ఆటోనగర్ హబ్ ఏర్పాటు చేయాలని రేటు కూడా తగ్గించాలని కమిటీ సభ్యులు అందర్నీ విన్నవించడం జరిగింది.

# ఇసుక సరఫరా విధానం లో సమస్య ఉంటే 18004252540 కి ఫోన్ చెయ్యండి

**రిచ్ ల వద్ద రెండు షిఫ్ట్ లలో బోట్స్ మ్యాన్ బృందాలను నియమించాలి**

**విశాఖపట్నం జిల్లా కు ఈ పాయింట్ ద్వారా బల్క్ అందుబాటులో ఉంచాము**

**జెసి, ఆర్డీవో తో కలిసి వంగలపూడి రిచ్ తనిఖీ**

**కలెక్టరు పి ప్రశాంతి**



**ప్రజాభూమి,సీతానగరం**

జిల్లాలో ఇళ్ళ నిర్మాణాలు కోసం, ఇతర ప్రభుత్వ ప్రాధాన్యతా పనుల కోసం అవసరమైన ఇసుక అందుబాటులో ఉండేలా బోట్స్ మ్యాన్ సొసైటి లు ప్రతి రీచ్ వద్ద రెండు షిఫ్ట్ లలో ప ని చే య ా లి ్స ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు.శనివారం సాయంత్రం సీతానగరం మండలం వంగలపూడి రీచ్ ను జెసి ఆర్డీవో తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, నిర్మాణ పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇసుక సరఫరా చేయడమే లక్ష్యంగా పెద్ద మొత్తంలో బోట్స్ మ్యాన్ సొసైటి లకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. వంగలపూడి రీచ్ పాయింట్ ద్వారా కనీసం రోజుకు 2000 మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులో తీసుకురావాలన్నారు. ఇందుకోసం రెండు షిఫ్టులో బోట్స్ మ్యాన్ సొసైటి లు పనిచేయాల్సి ఉంటుందన్నారు. విశాఖపట్నం జిల్లాకు ఈ రీతిను కేటాయించడం జరిగిందని ఇక్కడ నుండి ఆ జిల్లాకు బల్కే ఆర్డర్ లోను పంపుతున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా ఎక్కువ మొత్తంలో తెలవకాలని తీసుకువచ్చి అందుబాటులో ఉంచితే ఉపయోగ ఉంటుందన్నారు. దూర ప్రాంతం నుంచి ఇసుక లారీలు వేచి ఉండే సమయం వినియోగదారులపైనే వేసే అవకాశం ఉన్న దృష్ట్యా ఎక్కువ మొత్తంలో చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇసుకను తీసుకువెళ్లే వ్యక్తులు తగిన ఆధారాలు చూపాల్సిన ఉంటుందని పేర్కొన్నారు.ఇసుక రవాణా , సరఫరా విషయంలో ఏమైనా అభ్యంతరంలో ఉన్న ఎడల అధిక మొత్తంలో డిమాండ్ చేస్తున్న జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004252540 కు ఫోన్ చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలియజేశారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు రాజమండ్రి ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ తదితరులు ఉన్నారు.

# పోలీసుల తీరు అత్యంత హేయనీయం



**పోలీసులు రౌడీల్లా కాకుండా చట్టపరంగా వ్యవహరించాలి**
**పోలీసుల తీరుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం**
**వైకాపా కార్యకర్తలను, నాయకులను బెదిరిస్తే సహించే ప్రసక్తే లేదు**
**ఎంపీ అవినాష్ రెడ్డి**
**ప్రజాభూమి, పులివెందుల**

పులివెందులలో పోలీసులు అర్ధరాత్రి వైకాపా నాయకుల ఇళ్లపై వెళ్లి లాఠీలతో తలుపులు కొట్టి భయభ్రాంతులకు గురి చేయడం మంచి పద్ధతి కాదని ఎంపీ అవినాష్ రెడ్డి పోలీసులు తీరు పై ధ్వజమెత్తారు. శనివారం పట్టణంలోని బాకరాపు రం జగన్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ నా వ్యక్తిగత కార్యదర్శి రాఘవరెడ్డి ఇంటికి శుక్రవారం అర్ధరాత్రి పోలీసులు వెళ్లి లాఠీలతో తలుపులు కొట్టడం,ఇంట్లో వారిని భయభ్రాంతులకు గురి చేయడం హేయమైన చర్య అన్నారు. పోలీసులు చట్టాన్ని చేతిలోకి తీసుకోకూ డదని,రౌడీల్లాగా వ్యవహరిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్త లను టార్గెట్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదన్నారు.తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు వైకాపా నాయకులపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారన్నారు. పోలీసులు చట్టాన్ని అతిక్రమిస్తే న్యాయస్థానం ద్వారా తగిన శాస్తి చేయిస్తామన్నారు .వర్రా రవీంద్రారెడ్డిని మహబూబ్ నగర్ సమీపంలో పోలీసులు అరెస్టు చేసి కడపకు తరలిస్తున్నారని పచ్చ మీడియాలో ప్రసారం చేస్తే పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి మాత్రం ఒక వీడియోను విడుదల చేసి పోలీసులకు ఎటువంటి సంబంధం లేదు అని చెప్పడం హాస్యాస్పదమన్నారు.బీటెక్ రవి శ్రీలంక, గోవాలో ఉంటూ సమాచారం తెలుసుకోకుండా మాట్లాడుతున్నారన్నారు. వర్రా రవీందర్ రెడ్డి ని కర్నూల్ డి టి సి లో ఉంచి విచారణ పేరుతో కర్నూల్ రేంజ్ డీఐజీ, అన్నమయ్య జిల్లా ఎస్పీలు దగ్గరుండి వేధిస్తున్నారన్నారు. తప్పుడు కేసులు బనాయించాలని చూస్తున్నారన్నారు. పోలీసులు చట్ట ప్రకారం నడుచుకోవాలని ఆయన వారికి సూచించారు .వర్రా రవీందర్ రెడ్డి ని పోలీసులు అరెస్టు చేసిన మాట వాస్తవమని కానీ పోలీసులు ఎందుకు ఒప్పుకోవడం లేదు అర్థం కావడం లేదు అన్నారు. వైకాపా నాయకులను కార్యకర్తలను కుటుంబ సభ్యులను వేధిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ సమావేశం లో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, శ్రీకాంత్ రెడ్డి, వైకాపా నాయకులు బలరామి రెడ్డి, జేసియస్ ఇన్చార్జిలు పార్లపల్లి కిషోర్, చంద్రమౌళి, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్రా రవీంద్ర రెడ్డికి వైసీపీ నుంచే ప్రాణ హాని



**ఎంపీ పిఏ రాఘవరెడ్డిని అరెస్టు చేసి విచారించాలి**
**సెల్ఫీ వీడియో రిలీజ్ చేసిన**
**బిటెక్ రవి**
**ప్రజాభూమి, పులివెందుల**

వర్రా రవీంద్రరెడ్డి విషయంలో వైసీపీ డ్రామాలు ఆడుతుందని,వైసీపీ వాళ్ళే సోషల్ మీడియాలో లీకులు ఇస్తూ అరెస్టు చేశారంటారు,వాళ్ళే తప్పించుకున్నాడు అని పోస్టులు చేస్తున్నారని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి శనివారం ఒక వీడియో రిలీజ్ చేసి మాట్లాడారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వైసీపీ నుంచే వర్ర రవీంద్రారెడ్డికి ప్రాణ హాని కలిగించి ఆ నెపాన్ని ఆంధ్రా పోలీసుల మీద టీడీపీ కూటమి మీద నింద వెయ్యాలని చూస్తున్నారని అన్నారు.వర్రా రవీంద్రా రెడ్డి విషయంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు .ఎంపీ అవినాష్ రెడ్డి పిఏ రాఘవ రెడ్డిని అదుపులోకి తీసుకొని విచారణ చెయ్యాలి అన్నారు. పిఏ రాఘవ రెడ్డి పాత్ర కీలకమైనది గతంలో వివేకానంద రెడ్డి హత్య కేసులో కూడా కీలకంగా ఉన్నాడన్నారు. వర్రా రవీంద్ర రెడ్డి అవినాష్ రెడ్డి పిఏరాఘవ రెడ్డితో ఫోన్ టచ్ లో ఉన్నాడన్నారు .పోలీసులు నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన అదుపులోకి తీసుకోవాలని ఆయన కోరారు.

# వైసిపి భ్రమను వీడండి అధికారుల్లారా తీరు మార్చుకోండి

**తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**
**ప్రజాభూమి ఒంటిమిట్ట:**



రాజంపేట నియోజకవర్గం సుండుపల్లె మండలంలో అధికారుల తీరు మార్చుకోవాలని,ప్రభుత్వం మారి ఐదు నెలలు గడుస్తున్న ఇంకా చాలామంది అధికారులు వైసీపీ ప్రభుత్వం ఉందనే భ్రమలోఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని,ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు హెచ్చరించారు.శనివారం నాడు పార్టీ అధ్యక్షులు కళ్ళె రెడ్డప్ప అధ్యక్షతన సుండుపల్లె టిడిపి మండల స్థాయి సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అధికారుల తీరుపై అనేక ఫిర్యాదులు చేశారు.ఏమాత్రంసహకరించడం లేదని,వైసీపీ ప్రభుత్వంలో ఉన్నట్లు ఇప్పుడు వారికే వంత పాడుతున్నారని, టిడిపికి వ్యతిరేకంగా పనిచేసే శక్తులకు సహకరించినందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని ఇలా అయితే మండలంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు చమర్తి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ అధికారులు ఇంకా వైసీపీ పాలనలో లాగా ఆ నాయకులు చెప్పినట్టు వ్యవహరిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సివస్తుందని,అలాగే నిబంధనల మేర వ్యవహరించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.టిడిపి నాయకులకు,కార్యకర్తలకు గౌరవం ఇస్తూ అధికారులు మండల అభివృద్ధిపై దృష్టి సారించాలని,అలా కాకుండా పాత వాసన పోగొట్టుకోకుండా ముందుకు వెళితే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఎంతో గౌరవం ఇస్తుందని,అందుకే తాము కూడా గౌరవంగానే ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలని కోరుతున్నామని,కొందరు అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్లైసిల్ కలుపు మందును మన ప్రాంతంలో అమ్మే విధంగా చూడాలి

**ఎరువుల దుకాణ యజమానులు, రైతులు ఎమ్మెల్సీకి వినతి**
**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల పట్టణంలోని పురుగు మందులు, ఎరువులు దుకాణ డీలర్లు శనివారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని గురునాథ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, చంద్రబాబు రెడ్డి, రాజశేఖర్ రెడ్డి లు ఆయన నివాసంలో కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు వ్యవసా యం మీద ఆధారపడివున్నారు అని వ్యవసాయ పొలాల్లో గడ్డి నిర్మూలనకై వ్యవసాయ కూలీలు దొరకక రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నా రని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్లైసిల్అనే కలుపు మందును వాడుతూ కలుపును చాలా కాలంగా రైతులు నిర్మూలించుకుంటూ వస్తున్నార న్నారు, కానీ మన ప్రాంతంలో ఇది ప్రభుత్వం నిషేధం చేయడం వలన రైతులు చాలా ఇబ్బంది లకు గురవుతున్నారని తెలిపారు.ఈ గ్లైసిల్ మన దేశంలో అన్ని రాష్ట్రాలలో ఫర్టిలైజర్స్ షాపులలో అమ్ముతున్నారని ఆయనకు తెలిపారు. ఈ గ్లైసిల్ గడ్డి మందును మన ప్రాంతంలో కలుపుమందు లేకపోవడం వలన ఇతర కలుపుమందులను రైతులు ఉపయోగిస్తున్నారని, వాటి వలన కలుపు పూర్తిగా నివారణ జరుగడం లేదని ఆయనకు వివరించారు.అందువలన రైతుల పంటల దిగుబ డులు తగ్గిపోతున్నాయి, గ్లైసిల్ కలుపు మందును మన ప్రాంతంలో కూడా అమ్ముకునే విధంగా చూడాలని ఆయననుకోరారు.ఇందుకు స్పందించి న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఈ సమస్య ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని వారికి తెలిపారు. అంతకుముందుగా ఎరువుల అంగళ్ళ యజమానులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని దుశ్శాలువాతో సత్కరించారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**– ఎస్ఐ. రంగారావు**
**ప్రజాభూమి, వేంపల్లె**



మద్యం సేవించి వాహనాలు నడపడం చట్ట రీత్యా నేరమని వేంపల్లి ఎస్ఐ రంగారావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం తన సిబ్బందితో కలిసి స్థానిక కడప రోడ్డు లోని హనుమాన్ జంక్షన్ , తదితర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా వాహన దారులకు పలు సూచనలు చేశారు. రికార్డులు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. అనంతరం ఎస్ఐ రంగారావు మాట్లాడుతూ వాహనదారులు వాహనాల రికార్డులతో పాటు హెల్మెట్ కూడా తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రంగారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గండి శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న జిల్లా కార్యదర్శి జయరామిరెడ్డి



**ప్రజాభూమి, వేంపల్లె**

చక్రాయపేట మండలం గండి క్షేత్రం లోని శ్రీ వీరాంజనేయ స్వామి వారిని శనివారం కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి, రఘుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గండిక్షేత్రం ఆలయ చరిత్ర గురించి ఆయనకు వివరించారు. ఇక్కడ ప్రవహిస్తున్న పాపాగ్ని నదిలో స్నానాలు చేసి ఆంజనేయ స్వామిని దర్శించుకుంటే సకల పాపాలు తొలిగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. తదనంతరం సింగారెడ్డి జయరామిరెడ్డి ఇడుపులపాయ లోని మల్లేలమ్మ గంగమ్మ దేవత ను దర్శించుకున్నారు. ఆయనతో పాటు శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న వారిలో సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, సింగారెడ్డి ఆదిత్యా రెడ్డి, వెంకటేష్, మాజీ దేవస్థాన కమిటీ సభ్యులు కమటం హరికుమార్ రెడ్డి, రెడ్డి కిషోర్ ఉన్నారు.

# క్యాన్సర్ అవగాహనపై శిక్షణ

**– 18 ఏళ్లు పైబడిన వారికి స్క్రీనింగ్ చేయాలి**
**– డాక్టర్ స్వాతిసాయి**
**ప్రజాభూమి, వేంపల్లె**

క్యాన్సర్ అవగాహనపై తాళ్లపల్లి పిహెచ్సి సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి ఆధ్వర్యంలో క్యాన్సర్ పై పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి 18 ఏళ్లు పైబడిన స్త్రీ, పురుషులకు స్క్రీనింగ్ చేయాలని సూచించారు. ఈనెల 14 నుంచి నోరు, రొమ్ము, గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్ కు సంబంధించి ఉచితంగా స్క్రీనింగ్ పరిక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీంతో



క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చన్నారు. ప్రజలకు కూడా అందుకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా బేగం, సూపర్వైజర్లు ఫకృద్దీన్, వెంకటలక్షుమ్మ, అరుణాదేవి, ఏఎన్ఎంలు, ఆశాలు పాలొన్నారు.

# అనాథ వృద్ధురాలికి ఆశ్రయం కల్పించిన వివేకానంద ఫౌండేషన్

**ప్రజాభూమి పోరుమామిళ్ళ :**

ఊరు పేరు తెలీదు, భాషా రాదు, ఎండకు, వానకు రోడ్డు మీదే దీన స్థితిలో ఉన్న ఒక అనాథ వృద్ధురాలిని శనివారం వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ఆదుకుని తమ సేవాశ్రమంలో ఆశ్రయం కల్పించారు. వృద్దురాలిని అక్కున చేర్చుకోవడం పట్ల స్థానికులు రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



ఎక్కడ అనాథలు కనిపించినా, ఆదరణ కరువై , తమ పని తాము చేసుకోలేకపోయిన వారికి సైతం తమకు 8897292237 ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే అభాగ్యులకు ఆశ్రయం కల్పించి కొత్త జీవితం ఇస్తామని పేర్కొన్నారు. దాతల సాయంతో ఆశ్రమం లో అన్ని వసతులతో ఉచిత సేవ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రామకృష్ణారెడ్డి తెలిపారు.ం

# మాదిగ – చలో కడప

## ఆత్మీయ సదస్సుకు భారీగా తరలి రావాలి

**ప్రజాభూమి, పులివెందుల**

పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండలం రామిరెడ్డి పల్లె హరిజనవాడలో కోళ్ల భాస్కర్, సూరి, రామకృష్ణ లు పర్యటించి మందకృష్ణ మాదిగ 17 వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటల కు శ్రీ రాజరాజేశ్వరి కళ్యాణమండపం, కడపలో జరగబోయే మాదిగల ఆత్మీయ సదస్సుకు భారీ జనసమీకర ణతో డప్పు కళాకారులు రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కోళ్ల భాస్కర్, కొమ్ము నాగేశ్వరరావు,గురునాథం, తాలూకా ఇన్చార్జి. గంగరాజు మాదిగ, వేంపల్లి పుల్లయ్య సాకే చరణ్ కుమార్, ఓబులేసు, పేట శీను అందరూ కలిసి ఇంటింటా ప్రచారంలో పాల్గొని కరపత్రాలు పంపిణీ చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



# వాహనదారులు లైసెన్సు తప్పనిసరి కలిగి వుండాలి

**– ఎస్సై. తిరుపాల్ నాయక్**
**ప్రజాభూమి, వేంపల్లె**



వాహనదారులు లైసెన్సు తప్పనిసరి కలిగి వుండాలని ఎస్సై. తిరుపాల్ నాయక్ అన్నారు. శనివారం ఆయన పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్, కడప రోడ్డు తదితర ప్రాంతాలలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాలకు సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన రికార్డులు వాహనంలో ఉంచుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, కానిస్టేబుల్ నజీర్ అహమ్మద్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పిఏ రాఘవరెడ్డి అరెస్టుకు పోలీసుల ప్రయత్నం

**రాత్రంతా ఇంటి వద్ద పోలీసులు పడిగాపులు**



**విషయం తెలుసుకొని ఇంటికి రాని రాఘవరెడ్డి**
**ప్రజాభూమి, పులివెందుల**

కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి రాఘవరెడ్డి అరెస్టు చేయడానికి శు క్రవారం రాత్రంతా ఆయన ఇంటి వద్ద పోలీసులు పడిగాపులు కాశారు.విషయం తెలుసుకున్న రాఘవ రెడ్డి ఇంటికి రాకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్టు సమాచారం. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వైయస్ అవినాష్ రెడ్డి ముఖ్య అనుచరుడు వర్రా రవీంద్రారెడ్డిని ఇదివరకే పోలీసుల అరెస్ట్ వస్తున్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన వర్రా రవీంద్ర రెడ్డితో రాఘవ రెడ్డి చాటింగ్ చేసినట్టు సమాచారం తో పోలీసులు అరెస్ట్ చేయడానికి వచ్చినట్టు తెలుస్తుంది. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు కార్యకర్తలుశనివారం ఉదయం రాఘవ ఇంటి దగ్గరకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. రాఘవ రెడ్డిని అరెస్ట్ చేస్తున్నట్టుఆయన తండ్రికి సమాచారం ఇచ్చినట్టు తెలుస్తుంది. వైసీపీ లీగల్ అడ్వైజర్ ఓబుల్ రెడ్డి రాఘవ రెడ్డి వస్తానే సమాచారమిస్తామని పోలీసులకు తెలపడంతో వారు వెళ్ళిపోయారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మురలీకృష్ణ

**ప్రజాభూమి పులివెందుల టౌన్**



గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కష్టపడి చదవాలని పాఠశాల జాయింట్ సెక్రెటరీ మురలీకృష్ణ అన్నారు. శుక్రవారం రాత్రి వేముల మండలం పరిధిలోని బెస్తవారి పల్లె గ్రామ సమీపంలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వసతి గృహంలోని వసతి సముదాయాలను శుభ్రతను, భద్రతను తనిఖీ చేశారు . విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడే విద్యార్థులతో రాత్రి పడుకున్నారు. శనివారం ఉదయం విద్యార్థులతో కలిసి పరిసరాలను పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపల్ ఛాంబర్ లో ఉపాధ్యాయులతో పలు విషయాలపై చర్చించారు. ఫలితాలకు సంబంధించిన ఇంటర్మీడియట్ ఫలితాలు తక్కువగా ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. రాబోయే పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించే విధంగా విద్యార్థులకు బోధనలను బోధించాలన్నారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పుష్పయాగం

**ప్రజాభూమి పులివెందుల టౌన్**




పులివెందుల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి పుష్పయాగం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వరదాచార్య స్వామి ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, పంచామృత అభిషేకాలు నిర్వహించారు అనంతరం వివిధ రకాల పుష్పాలతో పుష్పయాగం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం తో పుష్పయాగం నిర్వహిస్తామని ఆలయ అర్చకులు వరదాచార్యులు తెలిపారు ఈ పుష్ప యాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామికి వివిధ రకాల పుష్పాలను సమర్పించి తీర్థప్రసాదాలను అందుకున్నారు

# రోళ్ళబోడు బేస్ క్యాంపు ఆకస్మిక తనిఖీ



**–తనిఖీ నిర్వహించిన బద్వేలు సబ్ డిఎఫ్ ఓ బి.స్వామి వివేకానంద**
**ప్రజా భూమి ఒంటిమిట్ట**

సిద్ధవటం అటవీ శాఖ రేంజ్ పరిధిలోని రోళ్ళబోడులోని గొల్లపల్లి,సిద్ధవటం,బీట్ల వద్ద ఎర్రచందనం స్మగ్లర్ల ఆచూకీ కోసం సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది కూబింగ్ నిర్వహించారు.శనివారం బద్వేలు అటవీశాఖ సబ్ డి ఎఫ్ఓ బి.స్వామి వివేకానంద బేస్ క్యాంపును ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎర్రచందనం పరిరక్షణకై సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో సిద్ధవటం రేంజ్ అధికారిణి కళావతి,డిప్యూటీ రేంజర్ ఓబులేసు,ఎఫ్ బి ఓ లు పెంచల్ రెడ్డి,విశ్వనాథ్,మధు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**– సీఐ. సురేష్ రెడ్డి**
**ప్రజాభూమి, వేంపల్లె**

అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు వేంపల్లి సీఐ సురేష్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల డిఎస్పి ఆదేశాల మేరకు చింతలమడుగు పల్లె లోని జగనన్న కాలనీ సమీపంలో 12 బస్తాల రేషన్ బియ్యాన్ని టాటా సుమో, ఆటో ద్వారా అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ సురేష్ రెడ్డి తెలిపారు. రేషన్ బియ్యం విలువ దాదాపు 12000 రూపాయలు ఉంటుందని తెలిపారు. అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ సురేష్ రెడ్డి తెలిపారు.

## చట్టాలపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం

**సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు**

**ప్రజాభూమి ప్రతినిధి,పిఠాపురం**



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన తప్పనిసరిగా చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం బాబు అన్నారు.పిఠాపురం మండలం కుమారపురం గ్రామం దళితవాడలో నిర్వహించిన న్యాయ సేవ దినోత్సవంలో భాగంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.న్యాయపరమైన చట్టాలపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు,సలహాలు అందజేశారు.అనంతరం చట్టాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లా రాంబాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు, ఉప సర్పంచ్ బి.వీర్రాజు,మాజీ సర్పంచ్ ఎం.జగ్గారావు,న్యాయవాదులు బి.ఏ.కే.బాబు,బి.ఏసురత్నం,వై.శ్రీనివాస్,కే.నూకరాజు,పి.గంగాభవాని, వి.భార్గవి,రూరల్ ఎస్సై గుణశేఖర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళా రక్షక్ పై అవగాహన కల్పించిన పోలీసులు

**ప్రజాభూమి జగ్గంపేట**



కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామ పంచాయతీ పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో జగ్గంపేట సీఐ వై ఆర్ కె ఆధ్వర్యంలో వుమెన్ పోలీస్ సిబ్బందితో విద్యార్థినులకు గుడ్ టచ్ బాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ ఐ వై ఆర్ కే విద్యార్థులకు పలు అంశాలను వివరించారు. జాతీయ రహదారికి సమీపంగా వసతి గృహం ఉండడంతో విద్యార్థినిలు వస్తి గృహం నుంచి పాఠశాలకు వెళ్లి, వచ్చే సమయంలో రోడ్డు భద్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.వసతి గృహ అధికారిని పి.రోజా మేడం ను విద్యార్థులకు అందిస్తున్న మౌలిక వసతులు, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు... బాలికల సేఫ్టీ మరియు సెక్యూరిటీ విషయం లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.లిలి వసతి గృహంలో మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 65 మంది విద్యార్థినులు ఉండడంతో వారు హై స్కూల్ కు వెళ్లి వచ్చేటప్పుడు మార్గం మధ్యలో ఏదైనా ఇబ్బంది తలెత్తితే తక్షణం డయల్ 100, లేదా జగ్గంపేట సీఐ 9440796529, జగ్గంపేట ఎస్సై 9440796569 నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు..

## జాతీయ రహదారిపై గడ్డి ట్రాక్టర్ ను ఢీకొన్న లారీ

**ప్రజాభూమి గండేపల్లి**



గండేపల్లి మండలం గండేపల్లి గ్రామ శివారులో గడ్డి ట్రాక్టర్ ను లారీ ఢీ కొట్టింది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు రంగంపేట మండలం రాయవరం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు ట్రాక్టర్ పై గడ్డి లోడ్ వేసుకుని గండేపల్లి వైపు నుండి రాజమండ్రి వైపునకు వెళుచుండగా గండేపల్లి గ్రామ శివారు వద్దకు వెళ్లేసరికి ట్రాక్టర్ వెనకాల వస్తున్న లారీ డ్రైవర్ తన లారీని అజాగ్రత్తగా నడుపుకుని వచ్చి గడ్డి లోడుతో ఉన్న ట్రాక్టర్ వెనక భాగాన్ని ఢీకొట్టగా గడ్డిలోడ్ పై కూర్చుని ఉన్న నలుగురు వ్యక్తులు రోడ్డుపై పడిపోగా నలుగురికి గాయాలైనట్లు తెలిపారు. వారిని వైద్య నిమిత్తం రాజమండ్రి గవర్నమెంట్ హాస్పిటల్లో జాయిన్ చేసినట్లుగా ఇచ్చిన ఫిర్యాదు పై గండేపల్లి ఏఎస్ఐ బి చంద్రశేఖర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పీఠాధిపతుల ఆశీస్సులు తీసుకున్న టిటిడి పాలక్‌మండల సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**ప్రజా భూమి జగ్గంపేట**



తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసి తిరుపతి నుండి బయలుదేరిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు పలువురు పీఠాధిపతులు ఆశీస్సులు అందించారు. రేణిగుంట విమానాశ్రయంలో కుర్తాల పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వర నంద భారతి స్వామి వారు జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులను దీవించి ఆశీస్సులు అందించారు. అనంతరం కనెక్టివిటీ విమానంలో శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న ఆయనను శృంగేరి పీఠం తెలుగు రాష్ట్రాల ప్రతినిధి బంగారయ్య శర్మ జ్యోతుల నెహ్రూను కలిసి ఈనెల 26వ తేదీ గండేపల్లి మండలం నాయకంపల్లి గ్రామంలో భారతదేశంలోని అతిపెద్ద అగ్నిహోత్రుని ఆలయం శంకుస్థాపన పనులపై చర్చించారు. అనంతరం నెహ్రూకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ద

## శలపాక బాధిత కుటుంబాలకు మంత్రి సుభాష్ పరామర్శ!

**బాధితులకు న్యాయం, సాయం చేస్తామని మంత్రి భరోసా.**

**ప్రజాభూమి,రామచంద్రపురం.**



గడిచిన దీపావళి రోజున శలపాకలో ముగ్గురు హత్యకు సంబంధించిన గురైన బాధిత కుటుంబాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం సాయంత్రం పరామర్శించారు.ఈ అమానుష ఘటనలో ముగ్గురు మృతి చెందగా ఒకరు తీవ్ర గాయాల పాలైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో భర్తలను కోల్పోయి దీనస్థితిలో ఉన్న రెండు కుటుంబాలును మంత్రి సుభాష్ పరామర్శించి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు.ఘటనకు కారణమైన నిందితులకు శిక్ష పడేలా చట్టం తన పని తాను చేస్తుందని ధైర్యం కోల్పోవద్దని ఓదార్చారు. బాధితులకు ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయంతో పాటు, వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటామని మంత్రి



ఆకుంబాలకు హామి ఇచ్చారు.మృతుడు బత్తుల రమేష్ కు 7నెలల పసి బిడ్డ ఉన్నాడని తెలుసుకొని చలించిపోయిన మంత్రి సుభాష్ ఆ బిడ్డ పేరున కొంత సొమ్ము బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే బాధితురాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. మరోసారి శలపాక గ్రామాన్ని సందర్శిస్తానని మంత్రి ఈసంధర్బంగా హామీ ఇచ్చారు. ప్రశాంతతకు మారుపేరైన పల్లెల్లో ఇలాంటి విషాదకర సంఘటన జరగటం విచారకరమన్నారు.హత్యలు జరిగిన కారణాలపై పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడామని, ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించామన్నారు. గ్రామంలో శాంతి, సామరస్యం పునరుద్దించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు ఐక్యమత్యంతో తమ జీవనం సాగించాలని కోరారు. కూటమి ప్రభుత్వ హయాంలో హింసాత్మక ఘటనలకు తావులేదని మంత్రి సుభాష్ అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు అన్నారు.మంత్రి సుభాష్ వెంట కూటమి నాయకులు, చుండ్రు వీర్రాజు చౌదరి,శెలపాక సర్పంచ్ పోతుల గనిరాజు,పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాన్ని సందర్శించిన కలెక్టరు ప్రశాంతి, జెసి చిన్న రాముడు



**ప్రజాభూమిప్రతినిధి,రాజమహేంద్రవరం**

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు స్పెషల్ సమ్మరీ డివిజన్లో భాగంగా ఓటర్ నమోదు నిమిత్తము ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు.శనివారం సాయంత్రం స్థానిక తొర్రేడు మండల ప్రజా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు లేని ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని లక్ష్యంతో ప్రత్యేక సమ్మరీ రివిజన్ చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 18 ఏళ్ల ప్రతి ఒక్కరు ఓటుకు కోసం తమ పేరు నమోదు చేసుకోవాలని సంబంధిత ఓటర్ నమోదు కేంద్రాల్లో ఫారం సిక్స్ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. కొత్తగా ఓటర్ నమోదు తో పాటు , చిరునామా మార్పు పేరులో తప్పులు మార్పులు చేర్పులు కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకోసం నిర్ణీత ఫారం లో దరఖాస్తు చేసుకునేందుకు వీలుందని తెలిపారు. 18 ఏళ్ల నిండిన యువ వాటర్ లకు ఇది ఏడాది నాలుగు సార్లు ఫోటోకు నమోదుకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రశాంతి తెలిపారు. బీరువా రిజిస్టర్ పరిశీలించడం జరిగింది.కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు ఆర్ డి ఓ ఆర్ .కృష్ణ నాయక్ లు పాల్గొన్నారు.

## తూర్పు లక్ష్మీపురం మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సత్యప్రభ

**మృతులకు 5 లక్షలు ఎక్స్ గ్రేషియో,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం హామీ**

**ప్రజాభూమి ప్రతినిధి,ఏలేశ్వరం**



అడ్డతీగల మండలం తిమ్మాపురం వద్ద నిన్న ఏలేరు వాగులో ఇసుక తీస్తూ, ప్రమాదవశాత్తూ కాలువలోపడి మృతి చెందిన ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శనివారం పరామర్శించారు.బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరమని,ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురూ,సహాయం చేయటానికి వెళ్లిన మరో గిరిజన సోదరుడు మృతి చెందటం చాలా బాధాకరం గా ఉందన్నారు .ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరమని,ఇంటి నిర్మాణం కోసం అవసరం అయిన ఇసుక తెచ్చుకోవడం కోసం వెళ్లిన ఓ కుటుంబం ఇలా ప్రాణాలు కోల్పోవడంతో మనస్సు చలించి పోయింది అన్నారు.మృతులు ఒక్కొక్కరికీ అయిదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా,ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని అన్నారు.పోలీసులు, రెవెన్యూ వారు మరియు ఇతర అధికారుల నిరంతర పర్యవేక్షణ ఏలేరు వాగు పరిసరాలలో ఉండాలి అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభవ వెంట టిడిపి సీనియర్ నాయకుడు అలమండ చలమయ్య కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం.

**ప్రజాభూమి,కాకినాడ**



అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీలో 905వ రోజు పేదలకు అన్నదానం జరిగింది. విశాఖ జిల్లా తూర్పు నియోజకవర్గం ఫౌండేషన్ అధ్యక్షులుగా జి. శ్రీనివాసరావు ఎంపికైన సందర్భంగా పేదలకు అన్నదానం చేసినట్లు ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో ఫౌండేషన్ ద్వారా శ్రీనివాసరావు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారన్నారు.భోజనవసతి కల్పించడంలో అండగా ఉంటున్న టిడిపి నాయకులు, ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, మహిళా నాయకులు తదితరులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్ నగర ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్రి వీరబాబు మండపాక వీర వెంకట సత్యనారాయణ సురేష్ రమేష్ పౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో అన్నదానం పుణ్య పదం

**ప్రజాభూమిప్రతినిధి,కాకినాడ**



పవిత్రమైన కార్తీక మాసంలో అన్నదానం చేస్తే విశేషమైన ఫలితాలు లభిస్తాయి అని లయన్స్ క్లబ్బు జోన్ చైర్మన్ ఓం నమశ్శివాయ పేర్కొన్నారు. రమణయ్యపేటలో లయన్స్ క్లబ్ ప్రాంతీయ చైర్మన్ పద్మ తులసి సౌజన్యంతో వృద్ధులకు భోజన వితరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏది దానం చేసినా మరికొంత ఇస్తే బాగుంటుందనిపిస్తుందని కానీ అన్నం పెట్టినప్పుడు మాత్రం తిన్నవాళ్లు కడుపు నిండింది ఇక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారని అన్నారు. కార్తీక మాసంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పద్మ తులసి అభినందనీయురాలని ఓం నమశ్శివాయ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, జి కృష్ణమోహన్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (పిఎస్ఎఫ్ఐ) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నూతన జిల్లా కమిటీ ఎన్నిక....

**పి ఎస్ ఎఫ్ ఐ ప్రథమ రాష్ట్ర మహాసభలు కరపత్ర ఆవిష్కరణ**

**పి ఎస్ ఎఫ్ ఐ జిల్లా కన్వీనర్ బి. చంద్రమౌళి**

**ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ**

పి ఎస్ ఎఫ్ ఐ జిల్లా కో–కన్వీనర్ గా వై .రవికుమార్ , పి సంతోష్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లో ఈ కార్యక్రమం పి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి ప్రసన్నకుమార్ బాబు అధ్యక్షతన శనివారం ప్రథమ రాష్ట్ర మహాసభ కరపత్రిక విడుదల కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు సరైన వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి అన్నారు .మధ్యతరగతి కుటుంబాలకు విద్య అనేది అందని ద్రాక్ష పండులా తయారయింది ,విద్యను వ్యాపారంగా మార్చేశారు. ధనవంతులకు మాత్రమే ఉన్నత విద్యను అందిస్తున్నారు. ఎప్పుడైతే విద్య ను ప్రభుత్వం పరిధిలోకి తీసుకొని ప్రభుత్వ పరం అవుతుందో అప్పుడే సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు విద్య అనేది అందుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చేటువంటి విద్యార్థులకు సరైన సమయానికి బస్సులు నడపాలని చెప్పేసి డిమాండ్ చేయడం జరిగింది మరియు అదే విధంగా డిసెంబర్ 9,10,11 లో జరిగే పి ఎస్ ఎఫ్ ఐ ప్రథమ మహాసభలను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి అనేక మంది విద్యార్థులు తలారి వచ్చి మహాసభలను జయప్రదం చేయాలని తెలియజేశారు ఈ సందర్భంగా కాకినాడ ఆర్ సి పి ఏ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మహాసభ కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో చంద్రమౌళి,రవి,సంతోష్ అవీన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనతపై అవగాహన పెంచుకోవాలి !

**డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.**

**ప్రజాభూమి, రామచంద్రపురం**



రక్తహీనతపై ప్రతీఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హిమోగ్లోబిన్ పరీక్ష చేయించుకోవాలని పళ్ళు ,ఆకు కూరలు, కాయగూరలు ఆ,హారాన్ని గర్భిణీ స్త్రీలు తప్పక తీసుకోవాలని తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య కార్యనిర్వాహక కార్యదర్శి అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్ పర్సన్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీపద్మా రామ్ క్లబ్ అధ్యక్షులు పెంకె శివకుమార్ అధ్యక్షతన గర్భిణీ స్త్రీలకు పండ్లు బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగినది డాక్టర్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రతినెలా క్రమం తప్పకుండా వైద్యుని సంప్రదించాలని వారి యొక్క సూచనలు పాటించాలని కోరారు ముఖ్య అతిథిగా విచ్చేసిన అలయన్స్ గవర్నర్ అలై వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి నెల ఈ కార్యక్రమం చేపడతామని ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది లైఫ్ మెంబర్లుగా జాయిన్ అవ్వడం నాకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు కార్యక్రమంలో కరప పి హెచ్ సి పి ఎం ఎం ఎస్ వై ప్రోగ్రాంలో డాక్టర్ శ్రీనివాస్ నాయక్ డాక్టర్ పెద్దిరెడ్డి శ్రావ్య గైనకాలజిస్ట్ సి హెచ్ ఓ రత్నకుమారి కే రాజగోపాల్ రావు ఎం పి హెచ్ ఎస్ యమ్ డి వి సత్యనారాయణ హెచ్ వి ట్రెజరర్ వివి వి వరప్రసాద్ కరప పీహెచ్సీ సిబ్బంది ఎం.ఎల్ హెచ్ పీ లు ఏఎన్ఎం హెల్త్ అసిస్టెంట్ ఆశాలు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఎస్. కె వి టి డిగ్రీ కళాశాల మైదానం లో 68 వ అంతర్ జిల్లాల బాల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ ప్రారంభం.

**– పోటీలో పాల్గొనడమే విజయం**

**– క్రీడల పరిశీలకులుగా వి కె ఆర్ తంబి.**

**జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి కె. వాసుదేవరావు.**

**ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**



విద్యార్థి దశ నుండీ పోటీ తత్వాన్ని అలవరచుకోవాలని , పోటీలో పాల్గొనడమే విజయం అని జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి కె వాసుదేవరావు అన్నారు.శనివారం స్థానిక ఎస్ కె వి టి డిగ్రీ కళాశాల క్రీడా మైదానం లో 68 వ అంతర్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్ షిప్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వాసుదేవ రావు మాట్లాడుతూ , బాల్ బాడ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీలు తూర్పు గోదావరి జిల్లాలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. తాను తూర్పుగోదావరి జిల్లా లో ఏ పాఠశాల కు విజిట్ కు వెళ్లినా ఒకో ఆటలో ఒక విజేత కనిపించడం చాలా ఆనందం గా ఉందన్నారు. అక్కడి విజయగాథలు వ్యాయామ ఉపాధ్యాయుల కృషిని తెలుపు తున్నాయని, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు అందరినీ అభినందిస్తున్నానన్నారు. ఆటల పోటీల లో సాధించిన సర్టిఫికెట్స్ ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించేందుకు ఉపకరిస్తాయన్నారు. మీరు ఎంచుకున్న ఆట ను దీక్ష తో కూడి ఆడాలన్నారు. ఆరోగ్యానికి కూడా ఆటలు ఎంతో ఉపయుక్తం అన్నారు. పోటీతత్వం తో ముందుకు వెళ్లి, ఉన్నతికి రావాలని, రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడించలన్నారు.68 వ అంతర్ జిల్లాల బాల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలకు రాష్ట్రం లోని 13 జిల్లాల నుండీ 13 బ్యాచ్ లు పోటీకి వచ్చాయని, రెండు రోజులు పాటు ఈ పోటీలు జరుగుతాయని సభాధ్యక్షులు, అర్బన్ రేంజ్ డి ఐ. బి. దిలీప్ కుమార్ తెలిపారు. క్రీడాకారులకు వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయిని రమాదేవి వ్యాఖ్యాత గా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర స్థాయి పరిశీలకులు తంబి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా అధ్యక్షుడు ఏ వి డి ప్రసాద్,నాగరాజు, ఎస్ కె. వి టి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్ వి ఎమ్ సుబ్రహ్మణ్యం, సింహాద్రి ,ధనరాజ్, ఇబ్రహీం, ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి, రాఘవ రెడ్డి, వీరన్న , డేవిడ్ ,ప్రకాష్ ,బాల సుంకయ్య ,వెంకట్ ,శ్రీనుబాబు లక్ష్మి, సత్యవేణి, అన్నపూర్ణ, పరిమళ, సౌజన్య , ఇతర వ్యాయమ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.ద

## కృష్ణ గోదావరి బేసిన్ గ్యాస్ పై సిపిఐ దశల వారి పోరాటం

**సిపిఐ రాష్ట్ర సహాయ ముప్పాళ్ళ నాగేశ్వరరావు**

**సిపిఐ శత వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించండి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగ ప్రభాకర్**

**ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ**




కాకినాడకు 30 కిలోమీటర్ల దూరం సముద్ర గర్భం నుండి 2024 జనవరి 7 నుండి ప్రారంభమైందని దీని విలువ కొన్ని లక్షల కోట్లకు మించి ఉంటుందని ఆంధ్ర తీరంలో ఉన్న చమురు నిక్షేపాలు దేశ ఆర్థిక వ్యవస్థ స్వరూప [illegible] మార్చబోతున్నాయని అటువంటి నిక్షేపాలను కేంద్రం రాష్ట్రానికి వాటా ఇవ్వకుండా మోసం చేస్తుందని దీనిపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దశలు వారి పోరాటం నిర్వహిస్తుందని దీనికి సముద్ర తీర ప్రాంతమంతా మత్స్యకారులు అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.శనివారం మధ్యాహ్నం స్థానిక ఎస్టియు భవన్లో సిపిఐ జిల్లా సమితి సమావేశం తోకల ప్రసాద్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ ప్రాంతంలోనైనా స్థానికంగా లభ్యమయ్యే సహజ వనరులను ఉపయోగించుకునే హక్కు ఆ ప్రాంతానికి ఉంటుందని ఆ రాష్ట్రానికి 50 శాతం కేటాయించాలని 12వ ఫైనాన్స్ కమిషన్ కూడా చెప్పిందని దీనిని కేంద్రం అమలు చేయాలని లేకుంటే కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని ఢిల్లీపై పోరాటం చేయాలని ఆయన కోరారు.గత వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు వేలాది ఇళ్ల పట్టాలు ఇచ్చిందని స్థలాలు చూపించలేదని ఈ నేపథ్యంలో కొత్తగా వచ్చిన ప్రభుత్వం పేదలందరికీ గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు అంతేకాకుండా చాలామందికి సొంత ఇల్లు లేక మానసికంగా ఆవేదన చెందుతున్నారని ఇల్లు లేని పేదలందరూ సిపిఐ నాయకత్వంలో ఈ నెల 18వ తేదీన సచివాలయం ముందు హాజరయ్యి అర్జీలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈనెల 11న ఇసుక సమస్యపై భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ చేస్తున్న నిరసనకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం మేము అధికారులకు వస్తే కరెంట్ చార్జీలు తగ్గిస్తామని చెప్పారని ఇప్పుడు ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో ప్రజలపై భారం మోపడం అన్యాయం అన్నారు ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని కోరారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని వంద సంవత్సరాలుగా అశేషమైన త్యాగం చేసిందని డిసెంబర్ 26 తో శతవసంతాల ప్రారంభ వేడుక ప్రారంభమవుతుందని దీనిని పురస్కరించుకొని పార్టీ శ్రేణులు ఘనంగా జెండాలు ఆవిష్కరించి ప్రదర్శనలు బహిరంగ సభలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.కాకినాడ జిల్లా సమగ్ర అభివృద్ధికి జిల్లా ఇన్చార్జి మంత్రి కృషి చేయాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం పై కాకుండా కాకినాడ జిల్లా అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు ఇంకా ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు జిల్లా కార్యదర్శి కే బోడకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సత్యనారాయణ టి అన్నవరం ,బొబ్బిలి శ్రీను ,చింతపల్లి సుబ్బారావు కేశవరపు అప్పలరాజు రఘు మడగల రమణ శాఖ రామకృష్ణ కోమర్తి శ్రీనివాస్ సుబ్బలక్ష్మి ఎంఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ లని ఆకస్మికంగా తనిఖీ

ప్రజా భూమి ప్రతినిధి కొవ్వూరు/ నిడదవోలు / పెరవలి



నిడదవోలు మండలం పెండ్యాల గ్రామంలోని ఇసుక ఓపెన్ రీచ్‌ను కలెక్టర్ పీ . ప్రశాంతి , జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు, కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత, మైన్స్ ఏడీ భూషణ్ రెడ్డి తదితరులు పరిశీలించారు. అనంతరం కలెక్టర్ పి ప్రశాంతి, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, ఏడీ గనులు డి ఫణి భూషణ్ రెడ్డి తదితరులు పెరవలి మండలం తీపర్రు గ్రామంలో ఇసుక ఓపెన్ రీచ్ పాయింట్‌ను పరిశీలించారు.నిడదవోలు మండలం జీడిగుంట గ్రామంలో జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు మరియు తహశీల్దార్ నాగరాజు నాయక్, తదితరులు ఇసుక ఓపెన్ రీచ్ పాయింట్‌ను పరిశీలించారు.రీచ్ పాయింట్ వద్ద వినియోగదారుల తో కలెక్టరు ముఖాముఖి ట్రాక్టర్ అద్దె వివరాలు తెలుసుకున్న కలెక్టరు, ఆర్డీవో ఎట్టి పరిస్థితుల్లోనూ త్రవ్వకం చార్జీలు మినహా ఎక్కువ మొత్తం డిమాండ్ చేస్తే జిల్లా యంత్రాంగం కి లేదా కలక్టరేట్, ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చెయ్యాలి.ప్రజలు అవసరాలకి అనుగుణంగా డి శిల్టేషన్ పాయింట్స్, ఒపెన్ రిచ్ లు అందుబాటులోకి తీసుకుని రావడం జరిగింద జెసి చిన్న రాముడు తెలిపారు.ద

# ఆరోగ్య శ్రీ కింద ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల వైద్య సాయం

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్..

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఆరోగ్య శ్రీ కింద ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల వైద్య సాయం అందిస్తామని మంత్రి సత్యకుమార్ తెలిపారు.గత ప్రభుత్వం వైద్యారోగ్య రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని మండి పడ్డారు.కాకినాడలో ఆయన మీడియాతో మాట్లాడారు.వైద్య వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోంది.ఈ ఆర్థిక సంవత్సరం లో రూ.4 వేల కోట్లు ఖర్చు చేసేందుకు నిర్ణయించింది అని ఆయన పేర్కొన్నారు.

# షరీఫ్ పదవిపై జిలానీ హర్షం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు తెలుగుదేశం పార్టీలో తప్ప మరే పార్టీలో ఉండదని ఇందుకు తార్కాణం ఎమ్ఏ.షరీఫ్ పెద్ద ఉదాహరణ అని తెలుగుదేశం నాయకులు, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ జహిరుద్దీన్ జిలాని అన్నారు. ఈమేరకు ప్రకటన విడుదల చేశారు.గతంలో ఎన్నో పదవులు నిర్వహించారని, నీతి నిజాయితీ లకు మారుపేరు షరీఫ్ అని సీఎం చంద్రబాబు అడుగుజాడలలో నడవడం ఆయనకే సాధ్యమని ఆయన కొనియాడారు. జిలాని వెంట కరిముల్లా, కసమూర్, మౌలానా తదితరులు ఉన్నారు.

# పలని సుబ్రహ్మణ్య స్వామికి నిర్వహించే పాల్ కావిడి ఉత్సవం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ:



తమిళనాడు లోని పళని సుబ్రహ్మణ్యస్వామికినిర్వహించే పాల్ కావిడి ఉత్సవాలు శనివారం కరప మండలం వేలంగిలో నిర్వహించారు. వందల సంఖ్యలో స్వాములు పాలకావిడి ధరించి వేలంగి గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. బదిరెడ్డి వెంకన్న (డాల్ఫిన్ వెంకన్న) ఆధ్వర్యంలో కన్నుల పండువుగా ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఈ కార్యక్రమం జరిగింది.వేలంగి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త బదిరెడ్డి వెంకన్న కొన్ని సంవత్సరాలుగా అయ్యప్ప మాల ధరిస్తున్నారు.ఈ సారి ఆయన తన సొంత గ్రామం వేలంగిలో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక పురస్కరిందాదాపు 1000 మంది పైగా అయ్యప్ప స్వాములు పాల్ కావిడిలు ధరించి గ్రామంలో ఊరేగింపుగా తిరిగి సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి చేరుకున్నారు. గ్రామంలోని దేవాదాయ శాఖకు చెందిన పవిత్ర తుల్యభాగా నదీ తీరాన వెలిసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి సన్నిధిలో మహా గణపతి హెూమం, అయ్యప్ప స్వామి అష్టోత్తర పూజ, అభిషేకం నిర్వహించారు. అనంతరం దేవతామూర్తుల వేషధారణలు, చండా మేళ వాయిద్యాలు, బాలికల కోలాటం మధ్య వందలాదిమంది స్వాములు పాల్ కావిడిలతో ఊరేగిన అనంతరం వాటిని స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. పంచ హారుతుల కార్యక్రమం ఈ పూజకే హైలైట్ గా నిలిచింది. అనంతరం మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. బదిరెడ్డి వెంకన్న వీరలక్ష్మి దంపతులు, వారి తనయుడు మను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తో పాటు ఇతర ప్రజా ప్రతినిధు,లు రాజకీయ నాయకులు హాజరయ్యారు. ఎన్ కుమార్ వేల్ గురు స్వామి, డిమాధవకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవం తిలకించేందుకు యావత్తు గ్రామం తరలివచ్చింది. అయ్యప్ప శరణు ఘోషతో పళని సుబ్రహ్మణ్యస్వామి మంత్రోచ్ఛరణల మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కుడా చైర్మన్ గా తుమ్మల రామస్వామి

## జనసేన నాయకులు బిజెపి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం

ప్రజాభూమి,పెద్దాపురం



ప్రతిష్టాత్మక కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా పెద్దాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి తుమ్మల రామస్వామి (బాబు) నియమితులయ్యారు. ఈ సందర్భంగా జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలో కష్టానికి, సహనానికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అనడానికి చక్కటి ఉదాహరణ తుమ్మల బాబుఅని వారు వ్యాఖ్యానించారు. తుమ్మల బాబు జనసేనలో చాలా కాలం నుంచి పని చేస్తున్నారు. 2019లో పెద్దాపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా కూడా పోటీ చేశారు. 2024లో పొత్తులో భాగంగా ఈ సీటు టీడీపీకి వెళ్లగా నిమ్మకాయల చినరాజప్ప పోటీ చేశారు. పొత్తు ధర్మాన్ని తూ.చ. తప్పకుండా నిర్వర్తించిన బాబు చినరాజప్ప విజయానికి కృషి చేశారు. ఈ నేపథ్యంలో పార్టీ సీనియర్ నేతగా బాబు అందించిన సేవలను జనసేన గుర్తించింది. కీలకమైన (కుడా) చైర్మన్ గా ఆయనను సిఫార్సు చేసింది. కూటమి ప్రభుత్వం శనివారం విడుదల చేసిన రెండో విడత నామినేటెడ్ పదవుల జాబితాలో తుమ్మల బాబుకు ఆ స్థానం లో చోటు దక్కించుకున్నారు .

# ఖాళీ కంచాలతో నిరసన తెలియజేసిన క్లాప్ డ్రైవర్స్

## జీతాలు వేయకపోతే సోమవారం నుంచి ఆందోళన ఉధృతం చేస్తాం

ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ




క్లాప్ వాహన డ్రైవర్లు బకాయి జీతాలు చెల్లించాలని చేపట్టిన ఆందోళన 16వ రోజుకు చేరుకుంది నేటి ఆందోళనలో భాగంగా భానుగుడి సెంటర్లో ఖాళీ కంచాలతో తమ నిరసనని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలక వెంకటరమణ మాట్లాడుతూ గత 16 రోజుల నుంచి పలు రూపాల్లో ఆందోళన చేపడుతున్న మూడు నెలల జీతం వేయించడంలో జిల్లాలో ఉన్న అధికారులైన, మున్సిపల్ అధికారులైన సరైన చర్యలు తీసుకున్నటువంటి పరిస్థితులు కనిపించడం లేదు మూడు నెలల నుంచి జీతాలు లేక కుటుంబాలను పోషించుకోవడం కష్టతరమై తినడానికి తిండి లేదని తెలియజేస్తూ ఖాళీ కంచాలను వాయిస్తూ ఈరోజు నిరసన తెలియజేశారు ఈ నిరసన ద్వారానైనా అధికారుల్లో చలనం రావాలని అన్నారు. ఇదే వైఖరితో అధికారులు వ్యవహరిస్తూ ఉంటే సోమవారం నుంచి ఆందోళన మరింత ఉధృతం చేయడానికి సిద్ధపడుతున్నామని తెలియజేశారు. 9 నెలల నుంచి కట్ చేసిన పీఎఫ్ సొమ్ము ఖాతాకు జమ చేయకుండా ఉంటే పీఎఫ్ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. 16 రోజుల నుంచి ఆందోళన చేస్తున్న ఈ ఆందోళన క్రమంలో నైనా పిఎఫ్ అధికారుల దృష్టికి ఈ విషయాలు వెళ్లలేదా అని ప్రశ్నించారు. తక్షణమే కాంట్రాక్టర్ తో మాట్లాడి కట్ చేసిన పిఎఫ్ సొమ్మును కార్మికుల ఖాతాకు జమ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, ఇస్మాయిల్, కొండబాబు, రాజు, గంగాధర్, దుర్గాప్రసాద్, దుర్గ బాబు, వీరబాబు, భద్ర, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లి అప్పారావుని పరామర్శించిన వైసీపీ నేత మురళీ కృష్ణంరాజు

ప్రజాభూమి,ప్రత్తిపాడు



ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీలో కీలక నేత,అన్నవరం వైసీపీ నాయకులు కొండపల్లి అప్పారావు కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో వారిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు శనివారం పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని,ఎటువంటి సమస్య వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దడాల సతీష్,వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్న,వార్డ్ సభ్యులు కొల్లు చిన్న, మరియు వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కోరమాండల్ ఆధ్వర్యంలోనిత్యవసర సరుకులు పంపిణీ

ప్రజాభూమిప్రతినిధి,కాకినాడ




రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి మల్లీశ్వరి మాట్లాడుతూ తమ సంఘ అధ్యక్షురాలు అయిన వెంకట దుర్గావతి సూచనల మేరకు ప్రతి నెలా ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు సమకూరుస్తున్నామని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సహాయపడే వేదికగా కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం సేవలు అందిస్తుందని అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ. కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆర్థిక పరిపుష్టి కలిగిన వారందరిలో దానగుణం ఉండాలని అన్నారు. ఇతరులకు సహాయం చేయడంలో కలిగే సంతృప్తి మరి ఎందులోనూ లభించదని కృష్ణమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలీ అవర్ , లక్ష్మీ సృజన, మోహిని కుమారి, అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, చింతపల్లి సుబ్బారావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వకల్ లో డ్రోన్ హబ్‌కు 300 ఎకరాలు

## స్థలాలను పరిశీలించి డ్రోన్ కార్పొరేషన్ సీఎండీ కె. దినేష్ కుమార్
## స్థల సేకరణ త్వరతిగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
## జిల్లా ఆర్టీజీఎస్ , ఫైబర్ నెట్ జిల్లా కేంద్రాలూ పరిశీలన

**ప్రజాభూమిప్రతినిధిఅమరావతి:** కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల స్థలంలో డ్రోన్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. ఓర్వకల్లు ప్రాంతాన్ని డ్రోన్ హబ్ గా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఈ ప్రాంతంలో ఈ హబ్ ఏర్పాటుకు సంబంధించిన స్థలాలను దినేష్ కుమార్ శనివారం పరిశీలించారు. ఓర్వకల్లు, పాలకొలను, కోమరోలు, చింతపల్లె, సోమయాజులపల్లోలో డ్రోన్ హబ్ ఏర్పాటుకు అనువైన భూములను స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన డ్రోన్ హబ్ స్థలాల సేకరణ గురించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. చింతలపల్లె గ్రామం వద్ద పాలకొలను, మరియు కొమరోలు వద్ద కొన్ని భూములు డ్రోన్ హబ్ ఏర్పాటుకు అనువైన స్థలాలున్నాయని వివరించారు. ఆ స్థలాలను కూడా డ్రోన్ కార్పొరేషన్ సీఎండీ పరిశీలించారు. అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ ఓర్వకల్లును డ్రోన్ హబ్‌గా ఏర్పాటు చేయాలని సీఎం ఎంతో దృఢ నిశ్చయ్యంతో ఉన్నారని, ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోందని చెప్పారు. ఈ డ్రోన్ హబ్ ఏర్పాటు వల్ల ఇక్కడ ఎంతో మందికి ఉపాధి ఉద్యోగావకాశాలు లభిస్తాయని, ఈ హబ్ ఏర్పాటుకు కావాల్సిన భూముల సేకరణకు అత్యంత ప్రాధాన్యతివ్వాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా భూములను గురించి ఈ స్థల సేకరణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. స్థల సేకరణ, అనువైన స్థలాల గుర్తింపులో రెవెన్యూ, ఏపీఐఐసీ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. భూములు గుర్తింపు ఒకసారి పూర్తి చేస్తే వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని, సీఎం సూచనలతో ఈ ప్రాజెక్టు ఈ భూముల్లో ఎక్కడ ఏర్పాటు చేయాలనేదానిపైన ఒక తుది నిర్ణయం తీసుకుంటారన్నారు. స్థల సేకరణ పనుల్లో ఎలాంటి అలసత్వం లేకుబడా అధికారులు పని చేయాలని సూచించారు. ఓర్వకల్ ఆర్డీఓ సందీప్ కుమార్‌బీ ఏపీఐఐసీ జోనల్ మేనేర్, మండల తహసీల్దార్ విద్యాసాగర్‌లు ఆ ప్రాంతంలో భూముల లభ్యత గురించి డ్రోన్ కార్పొరేషన్ సీఎండీకి వివరించారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ప్రజా పోరు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిది,కాకినాడ



ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రజా పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సుందరయ్య భవన్ లో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు దువ్వ శేష బాబ్జి లు మాట్లాడుతూ మోడీ పాలనలో మహిళలు, చిన్నారులపై హత్యాచారాలు పెరుగుతున్నాయని విమర్శించారు. ఈరోజు దేశంలో పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసారు. నవంబర్ 14వ తేదీ వరకు జిల్లా లో వివిధ ప్రాంతాల్లో ప్రజలను కలుసుకొని కరపత్రాలు పంచుతూ, ప్రభుత్వ విధానాలు తెలియజేస్తూ, ప్రజలు చెప్పేది వింటూ క్యాంపెయిన్ నిర్వహిస్తామన్నారని తెలిపారు. 14 వ తేదీ న మండల కేంద్రాల్లో జరిగే ధర్నాలలో ప్రజలు భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె వీరబాబు, టి.రాజా పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ లా కళాశాలలో లీగల్ అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ




రాజీవ్ గాంధీ లా కళాశాల వారి లీగల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ శనివారం అనగా తేదీ 9 న కాకినాడ గ్రామం సూర్యారావుపేట గ్రామ పంచాయితీ నందు రాజీవ్ గాంధీ లా కాలేజ్ ఆధ్వర్యంలో లీగల్ అవేర్నెస్ క్యాంప్ నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ శ్రీ నరహరశెట్టి రవికిషోర్ గారు "గ్రామ ప్రజలు ప్రాథమిక చట్ట పరమైన హక్కులు వాటిని వినియోగించే విధానమును "ఈ లీగల్ అవేర్నెస్ క్యాంప్ ద్వారా తెలియ చెప్పటానికి ముందుకు వచ్చిన రాజీవ్ గాంధీ లా కాలేజ్ అధ్యాపకులను మరియు విద్యార్థులను అభినందించారు.ఇటువంటి కార్యక్రమములు ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి ప్రాథమిక చట్టములు వాటి యొక్క ప్రాముఖ్యత విధి విధానములో అనుసరించవలసిన పద్ధతుల్ని తెలుసుకోవడానికి మంచి అవకాశము అని అన్నారు.రాజీవ్ గాంధీ లా కాలేజ్ నిర్వహిస్తున్న ఉచిత లీగల్ సర్వీసెస్ ద్వారా ఎంతో మంది ప్రజలకి లబ్ది చేకూరుస్తుందని అన్నారు. రాజీవ్ గాంధీ లా కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ లా కాలేజ్ మరియు విద్యార్థులతో పాటుగా సిబ్బంది వారిచే ఫ్రీ లీగల్ సెల్ నిర్వహించబడుతుందని వాటి ద్వారా సలహాలు సూచనలు పొందవచ్చని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు చెప్పటం జరిగినది.లా కాలేజ్ సీనియర్ ప్రొఫెసర్ శ్రీ జంపన ప్రసాద్ గారు మాట్లాడుతూ "సాధారణ చట్ట విధానములు ప్రజలు తెలుసు కోవడం ద్వారా వాటి పై అవగాహన పెంపొందించుకోవడం ఆవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు. డాక్టర్ వై వసంత ఈ కార్యక్రమంలో విద్యార్థులతో మోటార్ వెహికల్ యాక్ట్ – సత్య శ్రీపాస్కో చట్టం/చైల్డ్ అబ్యూస్ యాక్ట్–సుగుణ గంగ.కార్మిక చట్టం – భార్గవి.ఉమెన్ ప్రొటెక్షన్ యాక్ట్–సుకన్య, విజయ్ కుమార్.కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్–లిఖిత. సైబర్ క్రైమ్స్–అనుష్క ప్రాథమిక చట్టం హక్కు–అభిషేక్ ఎఫ్ ఐ ఆర్–విజయ్ నిగోసిబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్–శ్రీదేవి ల్యాండ్ డిస్ప్యూట్స్–శశికళ మరిన్ని చట్టములు వాటి యొక్క విధి విధానాన్ని చెప్పటం జరిగింది. కార్యక్రమంలో పలు గ్రామ ప్రజలు వారి యొక్క సమస్యలను లీగల్ సెల్లో అడగటం వాటికి సమాధానాలు చెప్పటం జరిగినది. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సాధారణమైన ప్రజానీకానికి చట్టం వాటి యొక్క ప్రాముఖ్యత తెలుస్తుంది మరియు ఈ విధముగా అందుబాటులో ఉండటం చేత ఎంతోమంది లబ్ధి పొందవచ్చు అని అభిప్రాయపడ్డారు. చివరిగా కార్యక్రమాన్ని జాతీయ గీతం ఆలపించి ముగించినారు.ఈ కార్యక్రమం పాల్గొన్న ప్రతి అధ్యాపక సిబ్బందిని మరియు విద్యార్థులను కళాశాల చైర్మన్ శ్రీ విశ్వం శ్రీమహావిష్ణువు అభినందించారు.

# బాలదాసులతో శ్రీవారివ్రతపూజ

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ



పూర్ణ హృదయ ఆరాధనతో శ్రీవేంకటేశ్వర స్వామి వ్రతాన్ని నిర్వర్తించడం బాలదాసులకే సాధ్య మని గణపతి పీఠం పేర్కొంది. శ్రీవారి 58వ జపయజ్ఞ పారాయణ సందర్భంగా కాకినాడ సూర్యారావు పేట దూసర్లపూడి వారి వీధి లోని స్వయంభు భోగి గణపతి పీఠంలో శనివారం ఉదయం సుప్ర భాత వేళలో బాలదాసు లతో వ్రతపూజ నిర్వహించారు. బాలవాక్కు బ్రహ్మవాక్కుగా ప్రకృతి తత్వ పరమేశ్వర ప్రకా శితమని కార్తీకమాసంలో శివ కేశవ ఆరాధన వలన సృష్టి స్థితి లయ స్వరూప త్రిమూర్తులను ఏకకాలంలో పూజించే సత్య స్వరూపభాగ్యం దక్కుతుందన్నారు. పంచామృతాలతో విఘ్నేశ్వర దామోదర వేంకటేశ్వర స్వామి వార్లకు అభిషేకం నిర్వహించి సప్తగిరుల కలశప్రతిష్ట శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి సహస్రనామ పారాయ ణ గోవింద నామ సంకీర్తనలతో మంగళ హారతులు అందించారు.11న సోమవారం నాడు కార్తీకవన హారతి జరుగుతుందన్నారు.108 వారాలు పూర్తి చేసి పీఠం ఆధ్వర్యాన శ్రీవారికళ్యాణం తిరుమల బస్సు యాత్ర కోలసంబరం భారీ అన్నసమారాధన నిర్వహించడం ద్వారా స్వయంభు భోగి గణపతికి ధారణ చేసిన కాంస్య కవచ యజ్ఞ యాగాదులు పూర్తవు తాయన్నారు. శ్రీవారి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# గోవులను తల్లిగా భావించి పూజిస్తారు

ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ

హిందూ ధర్మంలో గోవులను పవిత్రంగా భావించి తల్లిగా పూజిస్తారని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ కృష్ణమోహన్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో విశ్వహిందూ పరిషత్ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో గోపాష్టమి పండుగను పురస్కరించుకుని జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇది శ్రీకృష్ణుడు గోవులను పూజించే పండుగ అని అన్నారు. దీపావళి తర్వాత కార్తీకమాసం శుక్లపక్షం అష్టమి నాడు గోపాష్టమిగా జరుపుకుంటామని అన్నారు. బృందావనంలోని గోవులను రక్షించే బాధ్యతను శ్రీకృష్ణుడికి అప్పగించినప్పుడు నిర్వహించిన వేడుకని అన్నారు. సంతోషకరమైన జీవిత అనుగ్రహాన్ని పొందడానికి గోపూజ



చేస్తారని అన్నారు. ఆవు తల్లిలాగా పోషకాహార అవసరాలు తీర్చడానికి పాలను అందిస్తుందని కృష్ణమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర శాఖ అధ్యక్షులు రాజా, అడబాల రత్న ప్రసాద్, ఓం నమశ్శివాయ, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి


## నూరు శాతం పట్టభద్రుల ఓట్లు నమోదే లక్ష్యం!



**బిజెపి మండల అధ్యక్షులు సలాది వీరబాబు.**
**ఓటునమోదు నేరుగా తాహశిల్దార్ కార్యాలయకి బిజెపి శ్రేణులు.**
**ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు తమవంతు కృషి .**
**ప్రజాభూమి, రామచంద్రపురం**

పట్టభద్రుల ఓటు నమోదులో నూరు శాతం పూర్తిచేసే లక్ష్యంగా బిజెపి శ్రేణులు పనిచేస్తున్నారని కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు సలాది వీరబాబు పేర్కొన్నారు . ఈమేరకు శనివారం కాజులూరు మండలంలో ప్రతి గ్రామానికి తిరిగి ఓట్లు రిజిస్ట్రేషన్ చేయించి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానని బిజెపి మండల అధ్యక్షులు సలాది వీర వెంకట సత్యనారాయణ (వీరబాబు) అన్నారు. ఇందుకోసం మండలానికి వచ్చిన బిజెపి జాతీయ మండల సభ్యులు రొక్కాల సత్తిబాబుతో మండల డిప్యూటీ తాసిల్దారుని కలిసి సత్తిబాబు ఎమ్మెల్సీ ఓటు నఖల్స్ తో ఓటు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ కూటమి అభ్యర్థిని గెలుపు గతంలో భారతీయ జనతా పార్టీ నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో తనకున్న అనుభవాన్ని అంతటినీ నేడు అమలాపురం పార్లమెంటు రామచంద్రపురం శాసనసభ నియోజకవర్గంలో మొత్తం ఒక బాధ్యతగా తనపై వేసుకుని పనిచేయును న్నట్లు వీరబాబు తెలిపారు. ఈ సందర్భంగా రొక్కాల సత్తిబాబు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో బాధ్యతగా వ్యవహరిస్తేనే ,ప్రజాస్వామ్య పాలన మనకు దక్కుతుందని, మంచి ప్రజాస్వామ్య పాలనకై మంచి వారిని ఎన్నుకునే హక్కు రాజ్యాంగం మనకు కల్పించిందని, ఓటు అనే ఆయుధంతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే ప్రజా ప్రతినిధులను మనం తప్పించాలని, మేధావులుగా మనం తీసుకునే నిర్ణయం రేపు సామాన్య ఓటర్ లకు మార్గదర్శకం కావాలన్నారు.దానికై ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఓటర్ గా నేరుగా ఓటు నమోదుకై మండల కార్యాలయాకి బిజెపి మండల అధ్యక్షులు వీరబాబు తో కలిసి రావడం జరిగిందని సత్తిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమినాయకులు తదితరులు పాల్గొన్నారు.ది

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహార సమతుల్యత కాపాడుకోవాలి !



**గొల్లపాలెంలో డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.**
**ప్రజాభూమి,రామచంద్రపురం**

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహార సమతుల్యతను కాపాడుకోవాలని మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు సూచించారు .కాజులూరు మండలం గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అలయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపాలెం లీలా కళ్యాణి సాధన క్లబ్ అధ్యక్షులు అలై పుష్పలత గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార పంపిణీ చేయడం జరిగింది .ముఖ్యఅతిథిగా అలయన్స్ గవర్నర్ వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా ఆసుపత్రికి వచ్చి చూపించుకోవాలని చిన్నచిన్న వ్యాయామాలు కూడా చేయాలని చెప్పారు .ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎన్ సౌజన్య మాట్లాడుతూ మనకి అందుబాటులో ఉండే మునగాకు, తోటకూర ,గుడ్లు మొదలగు పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలని తెలియజేశారు . గొల్లపాలెం పీహెచ్సి సౌజన్య ఎంపి హెచ్ ఈఓ వైకుంఠరావు గొల్లపాలెం పీహెచ్సి ఏఎం పిహెచ్ ఎం శ్యామ్యూలు, ఎం ఎల్ హెచ్ పి లు,ఎఎన్ఎం లు హెల్త్ అసిస్టెంట్స్ మేల్ ఆశాలు లీలా కళ్యాణి సాధన గొల్లపాలెం క్లబ్ అధ్యక్షురాలు సలాది పుష్పావతి, నున్న వెంకటేశ్వర్రావు,బోలా సురేష్ బాబు, పబ్బినీడి లక్ష్మి, ఈలి లక్ష్మి దంగేటి సత్తిబాబు శ్రీపద్మా రామ్ అధ్యక్షులు పెంకె శివకుమార్, కోశాధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ద్రాక్షారామంలోకాపు సామాజిక కార్తీక వన సమారాధన!

**పేపకాయలబాబ్జీ కళ్యాణమండపంలో కాపుసోదరులంతా ఆహ్వానితులే.**
**బారీ అన్నదాన సమారాధనకు ఏర్పాట్లు పూర్తి.**
**రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వాహణ.**
**కాపు సామాజిక వర్గానికి ఆహ్వాన కమిటీ పిలుపు.**
**ప్రజాభూమి,రామచంద్రపురం.**



రామచంద్రపురం నియోజకవర్గంలో గల కాపు సామాజిక వర్గానికి ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించి భారీస్థాయిలో అన్న సమాధానాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆహ్వాన కమిటీ పేర్కొంది.ఈమేరకు శనివారం నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఆహ్వాన కమిటీ పర్యటించి పలువురిని ఆహ్వానించారు.కాగా ఇప్పటికే గతవారం రోజులనుండి గ్రామాల్లో పర్యటించి అందరినీ కలుసుకుని ఆహ్వానాలు పలుకుతూ బిజిబిజగా తిరిగారు.ఆదివారం ఉదయం 9.గంటలనుండి ప్రారంభం కానున్న కార్యక్రమం రామచంద్రపురం మండలం వెంకటాయపాలెంలోశ్రీసాయిమాధవానంద ఫంక్షన్ హాలు (పేపకాయల బాజ్జీ) కళ్యాణ మండపం నందుకార్తీక వన సమారాధనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహించనున్న . ఈకార్యక్రమానికి నియోజకవర్గ కాపు సామాజిక వర్గానికి చెందిన అందరూ ఆహ్వానితులేనని కమిటీ సభ్యులు తెలిపారు.కాగాసమయాభావం వలన అందరిని వ్యక్తిగతంగా కలవలేకపోతున్నామని కనుక అన్యధా భావించక కాపు సోదర, సోదరీమణులు కుటుంబ సమేతంగా విచ్చేసి ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసినదిగా కమిటీ సభ్యులు ఈసంధర్భంగా కోరారు.వినోద ఆహ్లాద కార్యక్రమాలు కోసమే వేదిక ఏర్పాటు చేసామని ఇక్కడ ఎటువంటి ప్రసంగాలకు తావులేదని పేర్కొన్నారు . ఈవిషయంలో అందరూ సహకరించాలని ఆహ్వాన కమిటీ కోరింది.

## అగ్ని బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏపీ ఆర్ సి ఎస్ ఆధ్వర్యంలో ధర్నా.

**ప్రజాభూమి,జగ్గంపేట**




జగ్గంపేట శివారు, రామవరం పంచాయతీ పరిధి, రంగవల్లి నగర్ లో అగ్ని ప్రమాదం వలన ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన రోజువారి కూలీ భద్రాసి శివ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగ్గంపేట తహసీల్దార్ వారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మార్వో గారు సానుకూలంగా స్పందించి, సంఘటన స్థలాన్ని పరిశీలించి, బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆందోళనకారులు ధర్నాను విరమించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ అగ్ని బాధితులు నిరుపేద వారిని, రెక్కాడితేనే గాని డొక్కాడని బ్రతుకులు అన్నారు. భద్రాసీ శివ రోజు కూలి చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు అన్నారు. పిల్లల చదువుల నిమిత్తం రూపాయి రూపాయి పోగేసి కూడబెట్టిన లక్ష రూపాయల నగదు మరియు ఫ్రిజ్జు, మంచం, పక్కింటి వారికి చెందిన హెచ్ఎఫ్ డీలక్స్ మోటర్ సైకిల్ వంటి విలువైన వస్తువులు కాలిపోయాయన్నారు. తక్షణమే అగ్ని బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే గారు,ప్రభుత్వం ద్వారా అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్సిఎస్ నాయకులు డి సురేష్, డాన్ శ్రీను, ఆంధ్ర, జంపెల్లిదర్గా, వి అరవాలమ్మ తదితరులు పాల్గొన్నారు.ది

## నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న మురళీకృష్ణంరాజు

**కృష్ణంరాజును కలుస్తున్న వైసీపీ నాయకులు.**
**ప్రజాభూమి శంఖవరం**



అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం వేల్చూరు గ్రామంలో శ్రీ నూకాలమ్మ అమ్మవారి ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత ముదునూరి మురళీకృష్ణంరాజు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ముదునూరిని సాదరంగా ఆహ్వానించారు. మురళీకృష్ణంరాజు ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని జగన్మాత ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో, సిరిసంపదలతో తులతూగాలని, నూకాలమ్మ దీవెనలు, ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. మురళీకృష్ణంరాజు ఇటీవల టిడిపికి రాజీనామా చేసి మాజీ సీఎం జగన్ సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి కృష్ణంరాజు రాకతో నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన స్వగ్రామం ధర్మవరం గ్రామానికి చేరుకొని మర్యాదపూర్వకంగా కలుసుకుంటున్నారు. ఇక్కడకు వచ్చిన కార్యకర్తలతో మురళీరాజు మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరిందని, అమలు కాని హామీలతో కూటమి ప్రభుత్వం ప్రజలను మోసగించిందని, ప్రత్తిపాడు నియోజకవర్గంలో అందరూ కలిసి వైసిపి పార్టీకి మళ్లీ పూర్వవైభవం తీసుకొద్దామని అన్నారు.



## చీడికమ్మ జాతర పోస్టర్లను ఆవిష్కరించిన యనమల అశోక్ బాబు

**ప్రజాభూమి తుని**

చీడికమ్మ అమ్మవారి జాతరకు తుని మండలం కేవో మల్లవరం సర్వాంగసుందరంగా ముస్తాబవుతోంది.కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీచీడికమ్మ అమ్మవారి జాతరను గ్రామస్తులు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తారు.ఈఏడాది ఈనెల 12వ తేదీన అమ్మవారి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది.జాతరకు సంబందించిన పోస్టర్లను తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ ఆ గ్రామపెద్దలతో కలిసి ఆవిష్కరించారు.సీనియర్ నాయకులు,సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, ఇనుగంటి సత్యనారాయణ, చిటికెల శ్రీనివాసరావు, సుర్ల బోడయ్య,సుర్ల గోవిందు, చిటికెల శ్రీ రామ స్వామి,సింగంపల్లి నూకరాజు, శెట్టి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## యనమలతో రాజా అశోక్ బాబు భేటీ పలు అంశాలపై చర్చ

**ప్రజాభూమి,తుని**



తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడితో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు సమావేశమైయ్యారు.తేటగుంట క్యాంప్ కార్యాలయంలో సమావేశమైన యనమల, రాజా అశోక్ బాబు నియోజకవర్గంలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కూడ ఇద్దరు నేతలు సమాలోచనలు జరిపారు..ఈసమావేశంలో ఎస్ ఎల్ రాజు,ఇనుగంటి సత్యనారాయణ,చింతంనీడి అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## నాటక అకాడమీ చైర్మన్ గా గోపాలకృష్ణ నియామకం పట్ల నాగిరెడ్డి హర్షం!

**ప్రజాభూమి, రామచంద్రపురం.**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, గుమ్మడి గోపాల కృష్ణ ని రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గా నియమించడం పట్ల ద్రాక్షారామం నాటక కళా పరిషత్ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక సమాజాల నిర్వహణ కార్యదర్శి, హసన్ బాద సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు హర్షం వ్యక్తంచేశారు.ఈసంర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల రెండవ విడతలో కళారంగాన్ని గుర్తించి నాటక అకాడమీ చైర్మన్ గా గోపాలకృష్ణ నియమించడం అభినందనీయమని అన్నారు.దీంతో ఆయన చైర్మన్ గోపాలకృష్ణ ని ఈసంధర్భంగా అభినందించారు.

## టీఎన్ఎస్ఎఫ్ నేత బర్త్డే సెలబ్రేషన్స్ హాజరైన యనమల రామకృష్ణుడు

**ప్రభుభూమి,తుని**

.కాకినాడ జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి పక్కుర్తి వంశీ కృష్ణ బర్త్డే సెలబ్రేషన్స్ తెలుగు దేశం కుటుంబ సభ్యులఆనందోత్సవాల మధ్య ఘనంగాజరిగాయి.తొండంగి మాజీ ఎంపీటీసీ సభ్యులు పక్కుర్తి నూకరాజు తన తనయుడు వంశీ కృష్ణ వేడుకలను తేటగుంట క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు కేక్ కట్ చేసి వంశీ కృష్ణకు బర్త్డే విషెష్ తెలిపారు.ఈకార్యక్రమంలోతెలుగు దేశం నాయకులు యనమల రాజేష్, సుర్ల లోవరాజు చింతంనీడి అబ్బాయి మోతుకూరి వెంకటేష్,సాధనాల నూకరాజు,అరిగెల నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు



## నైతిక విలువల సలహాదారుగా గురువు చాగంటి నియామకం పట్ల సర్పంచ్ సతీష్ హర్షం!

**అభినందనలు తెలిపిన సర్పంచ్ నాగిరెడ్డి**
**ప్రజాభూమి, రామచంద్రపురం**



బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గురువుని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము నైతిక విలువల సలహాదారుగా (క్యాబినెట్ ర్యాంక్) నియమించడం పట్ల సతీష్ ఆటో కేర్ అధినేత, హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు హర్షం వ్యక్తంచేశారు.సంధర్భంగాఆయనకి సతీష్ రావు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.అనంతరం నాగిరెడ్డి సతీష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడతలో నామినేటెడ్ పదవులు నియామకంలో తమగువైన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ని గుర్తించి కేబినెట్ హోదా కలిగిన నైతిక విలువల సలహాదారుగా నియమించడం శుభ పరిణామని సర్పంచ్ సతీష్ రావు అన్నారు.హసన్ బాద సర్పంచ్ గా,ద్రాక్షారామ నాటక కళా పరిషత్ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక సమాజాల నిర్వహణ కార్యదర్శి,ఆర్గనైజింగ్ సెక్రటరీ, కాకినాడ ద యంగ్మెన్స్ హ్యాపీ క్లబ్ సభ్యులు గా తనకు ఎంతో ఆనందదాయకంగా ఉందని ఈసంధర్భంగా ఆయన పేర్కొన్నారు.

## కుమ్మరి లోవ పునరావాస కాలనీకి కదలిక

**మౌళిక వసతులకు 30.77 కోట్లు**



**తుని ఎమ్మెల్యే యనమల దివ్య వెల్లడి**
**ప్రజాభూమి,తుని**

వైకాపా పాలనలో అతీగతీ లేకుండా పోయిన పథకాలకు ఎమ్మెల్యే యనమల దివ్య మోక్షం కల్పిస్తున్నారు.అభివృద్దే ఆలంభనంగా నియోజకవర్గానికి ప్రగతి పునాదులు నిర్మిస్తున్న యనమల దివ్య పెండింగ్ ప్రాజెక్టుల దుమ్ము దులుపుకున్నారు.ఎమ్మెల్యేయనమల దివ్య కృషి ఫలితం తుని మండలం కుమ్మరిలోవ ఆర్ ఆర్ కాలనీ నిర్మాణాలకు కదిలిక వచ్చింది.పోలవరం కాల్వ నిర్మాణం వల్ల ఇళ్ళు కోల్పోయిన కుమ్మరిలోవ కాలనీ వాసులకు ఆర్ ఆర్ ప్యాకేజ్ కింద పునరావాస కాలనీ చేపట్టారు.లోగడ తెలుగు దేశం ప్రభుత్వ హయాంలోనే ఈప్రక్రియ మొదలయింది.ఆతర్వాత వైకాపా పాలనలో పునరావాస కాలనీకి అతీగతీ లేకుండా పోయింది.ఇప్పుడు ఎమ్మెల్యే యనమల దివ్య ప్రత్యేక ఫోకస్ పెట్టి కాలనీలో అన్ని మౌళిక వసతులు 30 కోట్ల 77లక్షలు మంజూరు చేయించారు.అదేవిధంగా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా తుని కోర్టు భవనాలకు 6కోట్ల 25 లక్షలు మంజూరు చేసామని ఎమ్మెల్యే యనమల దివ్య తెలిపారు.

## ఆదిత్య ప్రొఫెసర్ వినాయక్ కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ

**ప్రజాభూమి గండేపల్లి**



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్శిటీ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ మూడే వినాయక్ కి ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ లభించింది. పండ్ల తోటల పంటల కోసం ట్రాక్టర్ మౌంటెడ్ రౌండ్ బేసిన్ మేకర్ కమ్ ఫర్టిలైజర్ అప్లికేటర్ అనే అంశంపై ఆయన సమర్పించిన థీసిస్ కు ప్రతిష్టాత్మకమైన ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, లాం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ ఇటీవల డాక్టర్ ని ప్రకటించిందని ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎన్ సతీష్ రెడ్డి తెలిపారు. వినాయక్ గత కొంత కాలంగా అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా సేవలందిస్తున్నారు.ఈ సందర్భంగా వినాయక్ కి ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి, యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డా ఎన్ సతీష్ రెడ్డి, ఎం శ్రీనివాస్ రెడ్డి, రమాశ్రీ, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఆదిత్య లో షి స్పీక్స్ క్లబ్ ప్రారంభం




**ప్రజాభూమి గండేపల్లి**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఐసీసీ విభాగం వారు షి స్పీక్స్ అనే క్లబ్ ను ప్రారంభించి దానిలో భాగంగా కళాశాల నందు క్యాంపస్ ప్లేసెమెంట్స్ లో 30 లక్షల ప్యాకేజ్ వచ్చిన విద్యార్థినిలను సన్మానించారు.ఈ కార్యక్రమం లో భాగంగా ప్రిన్సిపాల్ డా ఆదిరెడ్డి రమేష్, డీన్ అడ్మినిస్ట్రేషన్ డా వై కె ఎస్ సుబ్బారావు, డీన్ కెరీర్ గైడెన్స్ డా కిషోర్,సంజీవ్,డా రవి కుమార్, డీన్ ఆర్ డి డా రాఘవేంద్ర రావు మరియు ప్రిసైడింగ్ ఆఫీసర్ ఎస్ శ్వేతా రాధా పాల్గొన్నారు.ఈ క్లబ్ యొక్క ఉపయోగాలు కళాశాల ప్రిన్సిపాల్ డా ఆదిరెడ్డి రమేష్ విద్యార్థులకు వివరించారు. ప్లేసెమెంట్ వచ్చిన విద్యార్థులు మొదటి సంవత్సరం నుండి ఏ విధంగా శిక్షణ తీసుకోవాలి అలాగే మెళకువలు వివరించారు. ప్లేసెమెంట్ లో సెలెక్ట్ అయిన విద్యార్థులు వారికి తగిన సహకారం అందించిన కళాశాలకు కృతజ్ఞతలు తెలియజేసారు. దీనిలో భాగంగా షి స్పీక్స్ లోగో కాంపిటీషన్ నిర్వహించారు.

## ప్రగతి లో సైబర్ సెక్యూరిటీ నెట్వర్కింగ్ పై వర్క్ షాప్

**ప్రజాభూమి గండేపల్లి**




గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఐటి మరియు సైబర్ సెక్యూరిటీ వాభాగల వారు తమ మొదటి సంవత్సర విద్యార్థిని,విద్యార్థులకు స్పైప్రో సెక్యూరిటీ సోల్యూషన్స్ వారి సహకారంతో "సైబర్ సెక్యూరిటీ నెట్వర్కింగ్"అను అంశము పై మూడు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహించారని, దీనికి ముఖ్య అతిథిగా చైతన్య రాణి సి ఇ ఓ,స్పైప్రో సెక్యూరిటీ సోల్యూషన్స్ వారు విచ్చేశారని కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియచేసారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమములో విద్యార్థులు సైబర్ సెక్యూరిటీస్ మరియు నెట్వర్కింగ్ లలో ఉండే వివిధ ప్రక్రియలను మరియు ప్రాజెక్ట్స్ చేయుటకు అనుసరించవలసిన ప్రణాళికలను నిశితముగా అనుభవ పూర్వకముగా నేర్చుకున్నారని ఇటువంటి కార్యక్రమములు విద్యార్థులలో సాంకేతిక ప్రతిభను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఇందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు.అనంతరం ముఖ్య అతిథి చైతన్య రాణి,సి ఇ ఓ,స్పైప్రో సెక్యూరిటీ సోల్యూషన్స్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు సాధించడానికి ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం వి. హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, డా కె సత్యనారాయణ,డా జి నరేష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి**
**అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ**
**ఘనంగా జాతీయ న్యాయ సేవా దినోత్సవం**

**ప్రజాభూమి, హిందూపురంటౌన్**



రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అదనపు జిల్లా జడ్జి కం పల్లె శైలజ సూచించారు. ముఖ్యంగా చదువుకొని వారితో పాటు చదువుకున్న వారు కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోతున్నారని పేర్కొన్నారు. శనివారం జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ హరీష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో అదనపు జిల్లా జడ్జి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ చట్టాలపై తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాలన్నారు. దీనికి తోడు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల తో పాటు బాధ్యతలను కూడా గుర్తించాలని కోరారు. మనిషి పుట్టుక నుండి చావు వరకు ఖచ్చితంగా ప్రతి ఒక్కరి జీవితంలోనూ చట్టం ముడిపడి ఉంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యం చేరుకున్న తర్వాత నవ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అదేవిధంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయస్థానాల ద్వారా ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థినులు తమకు ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేసి వాటిని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లేనిపక్షంలో సమస్య సమస్య గానే మిగిలిపోతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పెరిగిన సాంకేతికతను మంచి కోసం మాత్రమే ఉపయోగించుకోవాలని తెలిపారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. అనవసర ఆందోళనలకు గురయితే భారీగా నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనన్నారు. పేద, ధనిక అన్న తారతమ్యం లేకుండా బాధితులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు సుదర్శన్, నవేరా, కళావతిలు బాలికా విద్య, బాల్య వివాహాలు, గృహహింస, ఓటు హక్కు తదితర అంశాలపై వివరించారు. ఇందులో భాగంగా పలు సమస్యలపై విద్యార్థినిలు అడిగిన న్యాయ అంశాలను అదనపు జిల్లా జడ్జి శైలజ పరిష్కారాలను తెలియజేశారు. ఇందులో భాగంగా ప్రకృతి, వికృతి, సంస్కృతి అనే అంశాలకు సంబంధించి సోదాహరణంగా అదనపు జిల్లా జడ్జి వివరించిన తీరు విద్యార్థినిలు, అధ్యాపకులను ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సంతోషి కుమారి, అతిక్, రవికుమార్, వీర సేన, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు శ్రీనివాసులు, హరినంద బాబు, ఊర్మిళ, సత్య, లోక్ అదాలత్ సిబ్బంది శారద, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా హయాంలో కిరికెర అభివృద్ధి శూన్యం

**-కబ్జాలు, దౌర్జన్యాలకే పరిమితమైన నాయకులు**
**-సొంత నిధులతో టిడిపి నాయకుల శ్రమదానం**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం రూరల్ మండల పరిధిలోని కిరికెర గ్రామపంచాయతీలో వైకాపా వైసీపీ సర్పంచ్, అధికారులు మూడేళ్లపాటు అధికారంలో ఉన్న సమయంలో ఉన్నపుడు అభివృద్ధి గాలికి వదిలేసి పంచాయతీ లో భూకబ్జాలు చేస్తూ, దౌర్జన్యాలకు పాల్పడ్డారని టిడిపి నాయకులు ఆరోపించారు. శనివారం పంచాయతీ పరిధిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తమ సొంత నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం స్థలాల్లో దాదాపు వెయ్యి నకిలీ పట్టాలు సృష్టించి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు.గత టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో 2014 - 2019 వరకు రహదారులు, డ్రైనేజీలు, బోర్లు వివిధ అభివృద్ధి కార్యాక్రమాలు దాదాపు రూ.5 కోట్ల నిధులతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో అభివృద్ధిని పరుగులు పెట్టించామన్నారు.పంచాయతీ లో డ్రైనేజీలు లో బ్లీచింగ్ పౌడర్ వెదజల్లడం, దోమల నివారణకు ఫాగింగ్ చేయడం జరిగిందన్నారు. అయితే వైకాపా పాలనలో అభివృద్ధి ఏమాత్రం జరగలేదని ఆరోపించారు.ప్రస్తుతం టీడీపీ కూటమి పార్టీ అధికారంలో కి వచ్చిన 5 నెలలకే ఒక్క కిరికెర పంచాయతీలోనే దాదాపు రూ.60 లక్షల నిధులను అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. వైసీపీ సర్పంచ్ భర్త, పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.అలాగే కిరికెర గేట్ వద్ద రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్ళ కంపలు తొలగించాలని అటు అధికారులకు ఇటు ప్రజాప్రతినిధులకు తెలియజేసిన ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. చివరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేకపోయిందన్నారు. దీంతో టిడిపి నాయకులు శ్రమదానం ద్వారా ముళ్ళకంపలను తొలగించాలని నిర్ణయించి ఈ మేరకు సొంత నిధులను సమకూర్చుకొని జెసిబి సహాయంతో కంపలను తొలగించి, రహదారిని ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా అధికారులు పంచాయతీ పరిధిలో అభివృద్ధికి సహకరించాలని మాజీ సర్పంచ్ హెచ్.ఎన్. రాము కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ద

# అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టకు ప్రత్యేక చర్యలు

**-శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం**
**-విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే సిబ్బంది పైనా చర్యలు**
**-జిల్లా ఎస్పీ వి.రత్న**

**ప్రజాభూమి, హిందూపురంటౌన్**



హిందూపురం ప్రాంతంలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టడమే గాక అసాంఘిక కార్యకలాపాల నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. శనివారం హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం డిఎస్పీ కె.వి. మహేష్, సిఐలు, ఎస్పైలతో హిందూపురం శాంతి భద్రతల విషయంపై సమీక్షించారు. అనంతరం జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. జిల్లాలో అతిపెద్ద పట్టణంగా పేరుగాంచిన హిందూపురం ప్రాంతంలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకట్ట వేయడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, ప్రజల సహకారంతో ప్రధాన రహదారుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. తద్వారా ప్రమాదాలు, దొంగతనాలు గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా రాత్రి వేళలో ప్రధాన వీధులతో పాటు శివారు ప్రాంతాల్లో రెండు డ్రోన్ కెమెరాల ద్వారా పోలీస్ గస్తీ తిరగడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ కు సంబంధించిన ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, భూములను సర్వే చేయించి చుట్టూ కంచె ఏర్పాటు చేస్తామన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. చిలమత్తూరు మండలంలో జరిగిన సామూహిక అత్యాచార సంఘటన దృష్టిలో ఉంచుకుని గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా వేశామన్నారు. సామూహిక అత్యాచార సంఘటనపై ఎప్పటికప్పుడు విషయాలను సేకరిస్తున్నామన్నారు. ఇప్పటికే విచారణ చేశామని మరింత లోతుగా విచారణ చేస్తున్నామని, దీనిలో డీఎన్ఏ నివేదిక రావాల్సి ఉందన్నారు. జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించడంలో సిబ్బంది తప్పు చేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని సిబ్బందిని ఎస్పీ హెచ్చరించారు. హిందూపురం సబ్ డివిజన్ కు త్వరలోనే మంచి పోలీస్ సిబ్బందిని నియమించి, హిం దూపురం ప్రాంతాన్ని ప్రశాంత వాతావరణంలోకి తీసుకొస్తామని తెలిపారు. సమావేశంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, అబ్దుల్ కరీం, జనార్ధన్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు

**ప్రజాభూమి, హిందూపురంటౌన్**




శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినీలు ప్రథమ స్థానం సాధించి ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ అనూరాధ పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు శనివారం కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తోటి విద్యార్థినీలు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ, శ్రీ సత్య సాయి సేవా సమితి తెలుగు, ఆంగ్లములలో వక్తృత్వ పోటీలను నిర్వహించారన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థినీలలో ద్వితీయ సంవత్సరం ఇంటర్ చదువుతున్న సుహానా ఆంగ్ల భాషలో ప్రథమ స్థానం సాధించిందన్నారు. అఫ్సాన ద్వితీయ స్థానం, లైభా సింధూస్ తృతీయ స్థానం సాధించారన్నారు. తెలుగు భాషలో నిర్వహించిన పోటీలలో మహాలక్ష్మి ప్రథమ స్థానం సాధించగా గంగోత్రి, నందిని, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారన్నారు. కళాశాలలో విద్యతో పాటు సామాజిక బాధ్యతను గురించి విద్యార్థినిలకు వివరించడంతోనే విద్యార్థినిలు ఈ పోటీలకు ఉత్తమ ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి అపార్ సంఖ్య ఎంతో కీలకం

**-ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రజాభూమి, హిందూపురంటౌన్**



చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి అపార సంఖ్య ఎంతో కీలకమైందని శ్రీ సత్యసాయి జిల్లా డీఐఈఓ రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలోని ప్రతి ఒక్క విద్యార్థికి ఒక ప్రత్యేక అపార్ సంఖ్యను కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ సంఖ్య వల్ల విద్యార్థులకు బహుళ ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఒక విద్యార్థి తన జీవిత కాలంలో ఒకే అపార్ నెంబర్ ను కలిగివుంటారని, ఈ సంఖ్య ద్వారా ఒక విద్యార్థి తన జీవిత కాలంలో నిర్వహించే అకాడమిక్ కార్యక్రమాలను పర్యవేక్షించవచ్చని తెలిపారు. ఈ అపార్ సంఖ్య ద్వారా దేశంలో ఆ విద్యార్థి ఎక్కడ చదువుతున్నాడో కూడా తెలుసుకొనే వీలవుతుందని చెప్పారు. అపార్ సంఖ్యకు సంబంధించి ఆ విద్యార్థికి ఒక డిజిటల్ లాక్/కి అకౌంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆ విద్యార్థి తన జీవిత కాలంలో పూర్తి చేసిన ప్రతి ఒక్క కోర్స్ మార్కుల జాబితాలు, సర్టిఫికెట్లు ఈ డిజిటల్ అకౌంట్లోనే నిక్షిప్తం చేయబడతాయన్నారు. తద్వారా ఈ డిజిటల్ అకౌంట్లోనే సర్టిఫికెట్లు తీసుకోవడానికి వీలవుతుందని పేర్కొన్నారు.ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఒనగూరుతాయన్నారు. ముఖ్యంగా విద్యార్థి ప్రొఫైల్ నిర్వహణ, విద్యా రికార్డుల కోసం కేంద్రీకృత డేటాబేస్, విద్యార్థి సమాచారాన్ని సులభంగా యాక్సెస్ చేయడం, దేశవ్యాప్తంగా డేటా మైగ్రేషన్ ఒక మేనేజ్ మెంట్ నుండి మరో మేనేజ్ మెంట్ కు తెలియజేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా స్ట్రీమ్‌లైన్డ్ రికార్డ్ కీపింగ్, మేనేజ్‌మెంట్, మెరుగైన డేటా ఖచ్చితత్వం , విశ్లేషణలు, సరళీకృత, సమగ్రత, జీవితకాలం మొత్తం కోర్సు, గ్రేడ్ ట్రాకింగ్, డిగ్రీ ధృవీకరణ, ఇప్పటికే ఉన్న విధానాలతో అనుసంధానం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. దేశంలోని ప్రతి ఒక్క వ్యక్తికి ఆధార్ నెంబర్ ఎంత ముఖ్యమో అలాగే దేశంలోని ప్రతి ఒక్క విద్యార్థికి కూడా అపార్ సంఖ్య అంతే ముఖ్యమని,శ్రీ సత్యసాయి జిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యనందిస్తున్న అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ మేనేజ్ మెంట్ ప్రిన్సిపాళ్ళు తమ కళాశాలలోని ప్రతి ఒక్క విద్యార్థికి అపార్ సంఖ్యను తెరిచేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థికి అపార్ సంఖ్య క్రియేట్ చేసి, వారి బంగారు భవిష్యత్తుకు పునాదివేయాల్సిందిగా కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించి వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించి తమ పిల్లల అపార్ సంఖ్యను తెరిచేందుకు సహకరించాలని రఘునాథ్ రెడ్డి వివరించారు.

## రాయి శెట్టి వివాహ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నియోజకవర్గం ఇమ్మడి

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం బి కన్వెన్షన్ నందు రాయిశెట్టి శ్రీనివాసరావు కుమార్తె తేజశ్విని వివాహ మహోత్సవానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించిన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులురావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, విజయరావు నరసింహా రావు, హుస్సేన్ ఖాన్, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ రామకృష్ణ, వీరయ్య, ఉమ్మడి రవీంద్ర, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, అనిల్ సింగ్, షఫీ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.




# అక్రమాల తొలగింపులో అక్రమాలు

**మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు**

**ప్రజాభూమి మార్కాపురం**

మార్కాపురం పట్టణంలో ఇటీవల ఆక్రమణల తొలగింపు విషయంలో అధికారులు ఒకే రీతిన కాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు ధ్వజమెత్తారు. శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అభివృద్ధి కోసం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం, ఆక్రమణల తొలగింపుకు మేము అభ్యంతరం చెప్పమని అన్నారు. కాలువలు హద్దుగా తీసుకొని ఎంక్రోచ్మెంట్ చేశారా? ప్రభుత్వ భూమిని గుర్తించి ఎంక్రోచ్మెంట్ చేశారా ? స్పష్టత ఇవ్వాలన్నారు. కాలువలను హద్దుగా చేసుకుంటే కాలువలు దాటి లోపలికి వెళ్లి బిల్డింగ్ ఎందుకు కూల్చారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఇక్కడ మీరు పార్టీలను దృష్టిలో పెట్టుకొని కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు అనేది ప్రజలందరూ గుర్తించారని ఈ సందర్భంగా రాంబాబు పేర్కొన్నారు.సబ్ కలెక్టర్, కమిషనర్ ఇతర అధికారులు ఈ విషయంలో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రెస్మీట్లో రాజకీయాలకు అతీతంగా ఎంక్రోచ్మెంట్ చేశామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నా వెంట వస్తే ఎక్కడెక్కడ ఎంక్రోచ్మెంట్ జరగలేదు, ఎక్కడెక్కడ ఎంక్రోచ్మెంటు జరగాల్సిన దానికన్నా ఎక్కువ జరిగిందో చూపిస్తానని స్పష్టత ఇచ్చారు. వెలుగొండ ప్రాజెక్టు విషయంలో మీరు అధికారుల వద్ద నుండి పూర్తి సమాచారంతో వస్తే బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గత ప్రభుత్వంలో దేవాలయాల భూములు, ఇతర భూములు ఆక్రమించుకున్నారని మా పార్టీ మీద నిందలు వేస్తున్నావు. ఇప్పుడు మీ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది కదా.. ఎవరైతే భూములు ఆక్రమించుకున్నారో వారిపై కేసులు పెట్టండి, ప్రజలకు న్యాయం చేయండి అని పిలుపునిచ్చారు. తప్పు చేస్తే మా పార్టీ కార్యకర్తలైన మందలించడానికి సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు. మా పార్టీలో ఎవరైనా పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే, ప్రజా ద్రోహులుగా మిగిలితే పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని తీవ్రస్వరంతో పేర్కొన్నారు. పదేపదే మా పార్టీ మీద బురద చల్లడం కాకుండా అధికారంలో ఉన్న మీరు గత ప్రభుత్వంలో తప్పులు చేసిన వారిని కోర్టుకు ఈడ్చి ప్రజలకు న్యాయం చేయాలని హితవు పలికారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ఎంపిపి కృష్ణారెడ్డి, తర్లుపాడు ఎంపీపీ సుబ్బారెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ షంషీర్ ఆలీబేగ్, మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్త నామినేటెడ్ పోస్టుల నియామకాల్లో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలని కోరిన తాళ్లపల్లి

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన అనంతరం జరిగిన నామినేటెడ్ పోస్టుల నియామకాల్లో ఆర్యవైశ్యులకు ఒకటి లేదా రెండు కార్పొరేషన్ చైర్మన్ పదవులు దక్కుతాయని మా ఆర్యవైశ్య జాతి ఆశించియున్నది.టీటీడీ బోర్డు విషయంలో కూడా అదే తరహా పరిస్థితి ఏర్పడి నందుకు చింతిస్తూ అతి త్వరలో జరుగు మలివిడత నామినేటెడ్ నియామకాల్లో మా ఆర్యవైశ్య జాతికి సముచిత స్థానం కల్పించాలని కోరుత.పార్టీ కష్టకాలంలో అధికారంలో లేని సమయంలో వ్యాపార వాణిజ్య సముదాయాలు,వ్యాపారస్తులు,వర్తకులు మన టీడీపీ పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించిన విషయం అధినాయకునికి తెలిసిన విషయమే.కనుక మా యొక్క విన్నపాన్ని మన్నించి ప్రభుత్వ కార్యకలాపాల్లో భాగస్వామ్యం అయ్యే విధంగా అవకాశం కలిగించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడునితెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ కోరారు.

# వర్రా రవీందర్‌రెడ్డిని వెంటనే మీడియాకు చూపాలి

**ఆ తర్వాత సోమవారం కోర్టులో హాజరుపర్చాలి..వర్రా రవీందర్‌రెడ్డి ఒక సోషల్ మీడియా యాక్టివిస్టా?...లేక అంతర్జాతీయ తీవ్రవాదినా?**
**ఎల్లో మీడియా ఎందుకు ఆ స్థాయిలో రాస్తోంది?వర్రా రవీందర్‌రెడ్డిని అంత దారుణంగా టార్గెట్ చేస్తోంది?..ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తప్పా?**
**ఎల్లో మీడియా కథనాలతో ఆందోళన కలుగుతోంది**
**రవీందర్‌రెడ్డికి ప్రాణహాని ఉన్నట్లు అనుమానం వస్తోంది**
**అనేక పరిణామాలు అందుకు రుజువుగా కనిపిస్తున్నాయి**
**ప్రభుత్వం, పోలీసులు వెంటనే దీనిపై స్పందించాలి**
**రాష్ట్రంలో యథేచ్ఛగా మానవ హక్కుల ఉల్లంఘన**
**ప్రజలకు ఎక్కడాస్వేచ్ఛ లేదు. అంతా భయం గుప్పిట్లో**
**అన్ని చోట్లా వైయస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తల అరెస్ట్**
**ఈ వ్యవహారంలో న్యాయమూర్తులు జోక్యం చేసుకోవాలి**
**రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి**

**ప్రజాభూమి,,ప్రొద్దుటూరు:**

పోలీసులు అదుపులోకి తీసుకున్న వైయస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డిని వెంటనే మీడియాకు చూపాలని, ఆ తర్వాత సోమవారం కోర్టులో ప్రవేశపెట్టాలని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే, రవీందర్‌రెడ్డి ప్రాణాలకు హాని కలిగించి, దాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుని, తమ పార్టీని అప్రతిష్ట పాల్జేసేలా టీడీపీ పథక రచన చేసిందన్న అనుమానం కలుగుతోందని ఆయన వెల్లడించారు. కేవలం సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని చెప్పి, ఆయన ప్రాణాలతో చెలగాటం ఆడటం సరి కాదని చెప్పారు. 'వర్రా రవీందర్‌రెడ్డి ఒక సోషల్ మీడియా యాక్టివిస్టా?. లేక అంతర్జాతీయ తీవ్రవాదినా?. ఎల్లో మీడియా ఎందుకు ఆ స్థాయిలో రాస్తోంది? వర్రా రవీందర్‌రెడ్డిని అంత దారుణంగా టార్గెట్ చేస్తోంది?ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తప్పా?' అని సూటిగా ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే, ఎల్లో మీడియా కథనాలతో ఆందోళన కలుగుతోందని, ఆయన ప్రాణాలకు హానిపై అనుమానం వస్తోందని చెప్పారు. ప్రభుత్వం, పోలీసులు దీనిపై స్పందించాలని కోరారు.ఒక పథకం ప్రకారం రాష్ట్రంలో వైయస్సార్‌సీపీపై దుష్ప్రచారం సాగుతోందన్న రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి.. బిటెక్ రవి వల్ల.. వర్రా రవీందర్‌రెడ్డికి ప్రాణహాని ఉందని.. అందుకే బిటెక్ రవి ఒక వీడియో రిలీజ్ చేసి, దాన్ని వైయస్సార్‌సీపీపైకి నెట్టే ప్రయత్నం చేశారని, ఇదంతా ఒక పక్కా వ్యూహంలో భాగమన్న అనుమానాలు బలపడుతున్నాయని చెప్పారు.రాష్ట్రంలో యథేచ్ఛగా మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని, ప్రజలకు ఎక్కడా స్వేచ్ఛ లేదని, అంతా భయం గుప్పిట్లో బతుకుతున్నారని తెలిపారు. ఎక్కడికక్కడ వైయస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టు చేస్తున్నారన్న రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, ఈ వ్యవహారంలో అందరు న్యాయమూర్తులు జోక్యం చేసుకోవాలని వేడుకున్నారు.

# గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై ముఖ్యమత్రి చంద్రబాబు సమీక్ష

**న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించిన సీఎం**
**కూచిపూడి థీమ్ తో టెర్మినల్ డిజైన్లు ఉండాలని సూచించిన ముఖ్యమంత్రి**

**ప్రజాభూమి,అమరావతి**

గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై ముఖ్యమత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేయాలని సీఎం అధికారులను కోరారు. కూచిపూడి థీమ్ తో టెర్మినల్ బిల్డింగ్ డిజైన్లు ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఉన్న డిజైన్లు అంత ఆకర్షణీయంగా లేవని...నిర్మాణంలో మన సంస్కృతీ సాంప్రదాయాలు ప్రతిభింబించేలా ఉండాలని సిఎం సూచించారు. ఉండవల్లిలోని తన నివాసంలో గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, పౌర విమానయాన శాఖ ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష చేశారు. పౌర విమానయాన అధికారులు ప్రజెంటేషన్ ద్వారా ప్రస్తుతం పనులు జరుగుతున్న తీరును, ప్రోగ్రెస్ ను వివరించారు. రూ.611 కోట్లతో జరుగుతున్న న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించారు. ఇప్పటి వరకు దీనికి సంబంధించి 58.50 శాతం పనులు పూర్తి అయినట్లు అధికారులు వివరించారు. అదే విధంగా రూ.85 కోట్లతో నిర్మిస్తున్న ఎటిసి టవర్ పనులు 52 శాతం పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న డిజైన్లపై చర్చ జరిగింది. డిజైన్లు మార్చాలని, రాష్ట్ర సంస్కృతి ప్రతిభింబించాలని సిఎం అన్నారు. మన సంస్కృతి ప్రతిభింబించేలా ఇంటీరియర్ డిజైన్లు ఉండాలని సిఎం సూచించారు. మన హస్తకళల ప్రతి రూపాలు ఇంటీరియర్ వర్కుల్లో కనిపించాలని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా 5 చోట్ల ఎయిర్ స్ట్రిప్ లు అందబాటులోకి తేవాలనే ఆలోచనలో ఉన్నామని సిఎం పౌర విమాన యాన శాఖ అధికారులకు తెలిపారు. మూలపేట, కుప్పం, దగదర్తి, తాడేపల్లిగూడెంతో పాటు అనంతపురం- తాడిపత్రి మధ్యలో ఒక ఎయిర్ స్ట్రిప్ తీసుకువచ్చే ఆలోచనలో ఉన్నామని సిఎం తెలిపారు. ఎయిర్ కనెక్టివిటీ పెంచి ఎకనమిక్ యాక్టివిటీ పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సిఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు, నిర్ణయాలకు పౌరవిమానయాన శాఖ సహకారం కావాలని ముఖ్యమంత్రి కోరారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677